నల్లగొండ
# వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శనివారం 3 , జూన్ 2023 16 పేజీలు





## అంబరాన్నంటిన
# దశాబ్ది సంబరాలు


- జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసుల గౌరవ వందన స్వీకరించిన మంత్రి
- ఆకట్టుకున్న శకటాలు
- అభివృద్ధిలో అగ్రగామి - సంక్షేమంలో స్వర్ణయుగం
- జిల్లాలో రూ. 34 వేల కోట్లతో అభివృద్ధి పనులు

ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ప్రారంభించిన దశాబ్ది వేడుకలు అంబరాన్నంటాయి. పట్టణాలు, ఊరు వాడల్లో చేపట్టిన ఉత్సవాలు అదిరిపోయాయి. పదేళ్ల పండుగ సంబరాల్లో అంతా భాగస్వామ్యమయ్యారు. కలెక్టర్ కార్యాలయం, ప్రభుత్వ, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో అమరవీరుల స్థూపానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరేడ్ గ్రౌండ్‌లో పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగురవేశారు. సూర్యాపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన త్రివర్ణ బెలూన్‌ను మంత్రి గాలిలోకి వదిలారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు

2లో...

## బాలలు బడిబాట పట్టేలా
## నేటి నుంచి ప్రత్యేక కార్యక్రమాలు

ప్రభాతవార్త-నల్లగొండ : ప్రభుత్వ పాఠశాలలను కార్పోరేట్‌కు దీటుగా అభివృద్ధి చేయడంపై ప్రభుత్వం దృష్టిసారించినా విద్యార్థులు చేరడానికి సుముఖత చూపడంలేదు. పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం పెరిగినా, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు, మధ్యాహ్న భోజనం వంటివి సమకూరుస్తున్నా ఆశించిన ప్రగతి కనిపించడం లేదు. ఈనెల 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభమవుతున్న దృష్ట్యా సర్కారు బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడంపై రాష్ట్ర విద్యాశాఖ దృష్టిసారించింది. ఈనెల 3 నుంచి ఈనెల 17వ తేదీ వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని



2లో...

## అక్రమ కేసులను ఎత్తివేయాలి
మాజీ ఎంపీ బుర నర్సయ్యగౌడ్



8లో...

# అంబరాన్నంటిన దశాబ్ది సంబరాలు



మొదటి పేజీ తరువాయి

ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్దే ఆయుధంగా పదేళ్ల ప్రగతికి పట్టాభిషేకమన్నారు. అభివృద్ధిలో జిల్లా అగ్రగామిగా నిలిచిందన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలన్నీ అర్హులందరికీ అందించినట్లు, అభివృద్ధిలో జిల్లా ముందు వరుసలో ఉందన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో రూ. 34 వేల కోట్లతో జిల్లా సమగ్రాభివృద్ధికి ఖర్చు చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామన్నారు. విద్యుత్ రంగంలో సంచలన విజయాలు సాధించినట్లు రూ. 1558.18 కోట్లతో విద్యుత్ రంగంలో విజయాలు సాధించామన్నారు. రూ. 1216 కోట్లతో మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి మంచి నీరు అందించామన్నారు. పట్టణ పేదరిక నిర్మూలనకు రూ. 1456.20 కోట్లు కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వృద్ధి రేటు 13.02 శాతానికి పెరిగిందన్నారు. దేశ జిడిపి వృద్ధి రేటు 10.02 శాతానికి తగ్గిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకానికి రూ. 339.71 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. జిల్లాలోని 42 శాఖలకు అభివృద్ధి పనుల నిమిత్తం రూ. 33,717.02 కోట్లు మంజూరు చేయించి అభివృద్ధిలో జిల్లాను అగ్రభాగాన నిలిపామన్నారు. జిల్లాలో రూ. 18.04 కోట్లతో 82 రైతు వేదికలను నిర్మించామన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీకి రూ. 17,651 యూనిట్లు పంపిణీకి రూ. 231.66 కోట్లు సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వివిధ శాఖలకు సంబంధించి 18 శకటాలు ప్రదర్శించారు. మున్సిపాలిటీ, పశుసంవర్ధక, పరిశ్రమ, మత్స్య, అటవీ, పంచాయితీరాజ్, మిషన్ భగీరథ, నీటి పారుదల, పౌరసరఫరాలు, వ్యవసాయ, షెడ్యూల్ కులాలు, రెవిన్యూ, వైద్య ఆరోగ్య, ఉద్యానవన, విద్య, గ్రామీణాభివృద్ధి శాఖల శకటాలు ప్రదర్శించారు. మెప్మా ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు రూ. 12.23 కోట్లు చెక్కులను మంత్రి అందజేశారు. కల్చరల్ టీమ్‌లకు ప్రశంసా పత్రాలు అందించారు. ఎండ వేడిమికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్, శానంపూడి సైదిరెడ్డి, బొల్లం మల్లయ్యయాదవ్, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ, గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, కలెక్టర్ వెంకట్రావ్, ఎస్పీ రాజేంద్రప్రసాద్, అదనపు హేమంత్ కేశవ్ పాటిల్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.





# బాలలు బడిబాట పట్టేలా నేటి నుంచి ప్రత్యేక కార్యక్రమాలు

ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఈసారి నిర్దేశించుకున్న లక్ష్యాలేమిటి? గతంలో ఎదురైన ఇబ్బందులు, వాటని ఎలా అధిగమించాలో ప్రత్యేక కథనం..

నిర్దేశించుకున్న లక్ష్యాలు..

- బడి ఈడు పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్చడం, ప్రవేశాల సంఖ్యను పెంచడం.
-తక్కువ విద్యార్థులు గల బడుల్లో తల్లిదండ్రులు, గ్రామ ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో నమోదు శాతాన్ని పెంచడం.
- బడి బయిట బాలలను గుర్తించి ప్రవేశాలు కల్పించడం.
- చదువు మధ్యలో ఆపేసిన వారిని గుర్తించి సరైన తరగతిలో చేర్పించడం.
- సమాజ భాగస్వామ్యం, మద్ధతుతో సర్కారు బడులను బలోపేతం చేయడం.
- అంగన్‌వాడీ కేంద్రాలో్ల 5ఏళ్ల వయసుగల బాలలను గుర్తించి వారిని బడిలో చేర్చుకోవడం.
- ఈనెల 3 నుంచి 9వ తేదీ వరకు గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహణ.
- ఈనెల 12 నుంచి 17వ తేదీవరకు నిర్ధారించిన రోజు వారి కార్యక్రమాలు నిర్వహించడం.

గతేడాది లోపాలు అధిగమించితేనే..

-ఏటా బడిబాట కార్యక్రమాన్ని చేపడుతున్నా ఆశించిన మేరకు లక్ష్యాలు సాధించడం లేదు. అప్పటిలోపాలను అధిగమించేందుకు ఈఏడాది జిల్లా విద్యాశాఖ, ఉపాధ్యాయులు దృష్టి సారించాల్సి ఉంది.
-పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులు సకాలంలో పంపిణీ చేయలేదు. ఈసారి ఆలస్యం కాకుండా చూడాలి.
- ప్రాథమిక పాఠశాలల్లో ఎక్కువ సంఖ్యలో పిల్లలు చేరినా ఒకరిద్దరు ఉపాధ్యాయులతో బోధించడం ప్రవేశాలపై తీవ్ర ప్రభావం చూపింది. ఉపాధ్యాయుల కొరత కూడా ప్రవేశాలను దెబ్బతీస్తుంది.
- విద్యావాలంటీర్లను నియమించకపోవడం, బడుల్లో అదనంగా ఉన్న బోధకులను విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న వద్దకు సర్దుభాటు



చేయడంలో విద్యాశాఖ విఫలమైంది. వసతుల కొరత ప్రవేశాలను దెబ్బతీసింది.
- పర్యవేక్షణ లోపంతోపాటు సమావేశాలు, వివిధ రకాల నివేదికల పేరుతో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఇతర పనులు చేతినిండా ఉండటం బోధనపై ప్రభావం చూపి బాలల సంఖ్యను దిగజార్చేలా చేసిందనే అపవాదు ఉపాధ్యాయుల్లో ఉంది.
- గతేడాది లోపాలను సవరించుకుంటూ ఈసారి ముందస్తు చర్యలు చేపడితేనే ప్రవేశాలు పెరిగే ఆస్కారం ఉంది.

మన ఊరు- మనబడి కలిసొస్తుందని ఉపధ్యాయుల భావన..

ప్రభుత్వ పాఠశాలల్లో సదుపాయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు- మనబడి కార్యక్రమం ఈసారి విద్యార్థుల ప్రవేశాలకు కలిసివస్తుందని ఉపాధ్యాయులు భావిస్తున్నారు. తరగతి గదులు, వంట గదులు, ప్రహారీలు, శౌచాలయాల నిర్మాణాలు-మరమ్మత్తులు, రంగులు వేయడం, డిజిటల్ తరగతులు, ఫర్నీచర్ వంటివి చేపడుతున్నారు. ఈసదుపాయాలతో బడి నూతన శోభ సంతరించుకోనుంది. ప్రైవేటుగా దీటుగా ప్రవేశాలు పెరుగుతాయనే ధీమాలో ఉపాధ్యాయులున్నారు. ఇప్పటికే జిల్లాకు పాఠ్యపుస్తకాలు చేరాయి. ఏకరూప దుస్తులను కుట్టేందుకు ఇచ్చారు. అవి సకాలంలో పంపిణీ అయ్యేలా చూడాలి.



# 60ఏళ్లలో జరగని అభివృద్ధి 9ఏళ్లలో జరిగింది

ఎమ్మెల్యే రవీంద్రకుమార్



దేవరకొండ, 2జూన్, ప్రభాతవార్త :

60ఏళ్లలో జరగని అభివృద్ధి కేవలం 9ఏళ్లలోచేసి చూపించిన ఘనత ముఖ్య మంత్రి కెసిఆర్‌కు దక్కుతుందని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో సంక్షేమ పథకాలు అమలు పరుస్తూ వ్యవసాయానికి ప్రతీకగా దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. దేశం చెప్పుకునే స్థాయికి ఎదగడం గర్వకారణంగా ఉందని అన్నారు. ప్రాజెక్టుల నిర్మాణంలో తెలంగాణ సస్యశామలం అవుతుందని తెలిపారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డివో గోపిరాం, డిఎస్పీ నాగేశ్వర్‌రావు, జెడ్పీటిసి సలహాదారుడు మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్,వైస్ చైర్మన్ రహత్‌అలీ, మున్సిపల్ కమీషనర్ వెంకటయ్య,మునికుంట్ల వెంకట్‌రెడ్డి,వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, జయప్రకాష్‌నారాయణ, ఇలియస్, ఉప్పల శ్రీను, ఇలియస్ పటేల్, సిఐలు శంకర్‌గౌడ్, పరిషారాం, ఎస్ఐ సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన మున్సిపల్ చైర్మన్ సుధాహేమేందర్‌గౌడ్

**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాదాద్రి మున్సిపల్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని యాదాద్రి మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, కౌన్సిలర్‌లు అరుణ రాజేష్, బూడిద సురేందర్, సీసీ విజయకృష్ణగౌడ్, దండబోయిన అనిల్‌యాదవ్, ఆవుల మమతసాయియాదవ్, తాళ్ళపల్లి నాగరాజు, బబ్బూరి మౌనిక, శ్రీధర్, కో.ఆప్షన్ సభ్యులు పెద్దబోయిన పెంటయ్యయాదవ్, గొర్ల పద్మభాస్కర్, మున్సిపల్ మేనేజర్ నరేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, బిట్టు హరీష్, ఎండీ యాకూబ్, మాజీ వార్డుసభ్యులు ముక్కెర్ల అండాలు, బూడిద ఐలయ్య, ముక్కర్ల సతీష్‌యాదవ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించిన బీఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు గుండ్లపల్లి లింగంగౌడ్, పయ్యావుల శ్రీనివాస్,బుడిగే సత్తయ్య,



సుదగాని ఉదయ్‌కుమార్, రజనీకాంత్, పెలిమేల్లి వంశీ, మణి, ఉప్పలయ్య, యూత్ నాయకులు పాల్గొన్నారు.

## స్టేట్ ర్యాంకు సాధించిన ఇంటర్ విద్యార్థికి సన్మానం

*అనంతగిరి, జూన్ 2 ప్రభాతవార్త*



ఇంటర్మీడియెట్ పరీక్షా ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 3వ ర్యాంకు సాధించిన పల్లా హర్షవర్ధినిని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని వెంకట్రాంపురం గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ కొండా రాణి జాన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 465 మార్కులు సాధించి మండలానికి, గ్రామానికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చిందన్నారు. గ్రామపంచాయితీ కార్యదర్శి గోపి మాట్లాడుతూ ఆడపిల్ల అంటే కేవలం ఇంటి పని, వంట పనికే పరిమితం కాదని హర్షవర్ధినిని ఆదర్శంగా తీసుకుని తల్లిదండ్రులు ఆడపిల్లలను చదివించి విద్యావంతులను చేయాలన్నారు. విద్యతోటి ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి రవి, కొండపల్లి జాన్, పాలోజు పుల్లయ్య, శివరాణి, మణెమ్మ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రగతి పథంలో తెలంగాణ రాష్ట్రం: ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్

*కోదాడ రూరల్, జూన్ 2 ప్రభాతవార్త*

అరవై ఏళ్ల అభివృద్ధిని కేవలం తొమ్మిదేళ్లలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేసి చూపించారని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్బంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పలు ప్రభుత్వ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆరు దశాబ్దాల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందన్నారు. ఎన్నో కుట్రలు, మరెన్నో కుతంత్రాలను చేధించి సీఎం కెసిఆర్ నాయకత్వంలో అత్యద్భుత తెలంగాణగా ఆవిష్కరించుకున్నామన్నారు. కేవలం తొమ్మిదేళ్లలో తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిని సాధించిందని ఆయన తెలిపారు. వినూత్న పథకాలతో దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసిన పథకాలు, జరిగిన అభివృద్ధిని దశాబ్ది ఉత్సవాల్లో ప్రజలందరికీ వివరించాలని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో సీఎం కెసిఆర్ నాయకత్వంలో అద్భుత తెలంగాణ ఆవిష్కృతమైందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో సంక్షేమంలో స్వర్ణయుగమని ఆయన అన్నారు. అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా, దిక్సూచిగా నిలుస్తున్న తెలంగాణ రాష్ట్రం ప్రగతి పథంలో దూసుకుపోతుందన్నారు. దశాబ్దాల పోరాటం, అమరవీరుల బలిదానాలు, కెసిఆర్ మడమ తిప్పని పోరాట ఫలితమే కోట్లాది మంది తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర కలను నెరవేర్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చింత కవితా రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మమధుసూదన్, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చందు నాగేశ్వరరావు, నాయకులు అల్తాఫ్ హుస్సేన్, పైడిమర్రి సత్యబాబు, నయీం, కౌన్సిలర్లు కోట మధుసూదన్, కట్టెబోయిన జ్యోతిశ్రీనివాస్, అపర్ణ వెంకట్, చందర్‌రావు, మదార్, అనంతా రపు బ్రహ్మం, కల్లూరు పద్మజ, గుండెల సూరి, మేదర లలిత, నాయకులు మామిడి రామారావు, రోజారమణి, బెజవాడ శ్రవణ్, ఖాజా, వంటిపులి శ్రీనివాస్, పిట్టల భాగ్యమ్మ, గంధం పాండు, బత్తుల ఉపేందర్, సత్యవతి, సంపెట ఉపేందర్, కోదాటి కృష్ణయ్య, కనగాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యతో పాటు క్రీడల్లో రాణించడం అబినందనీయం

*అనంతగిరి, జూన్ 2 ప్రభాతవార్త*



విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించడం అభినందనీయమని గోండ్రియాల సర్పంచ్ నెల్లూరి లీలావతి బాబూరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గోండ్రియాల ఉన్నత పాఠశాలలో సీఎం కప్ పోటీల్లో వాలీబాల్‌లో పాఠశాల పూర్వ విద్యార్థులు జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం పొందిన సందర్బంగా విజేతలను ఆమె అభినందించి మాట్లాడారు. పాఠశాల నుండి పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడంతో పాటు క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు రాణించడం ప్రశంసనీయమన్నారు. ఈ సందర్బంగా క్రీడల్లో ఉత్తమ శిక్షణ అందిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు రంగారావును అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు హరికిషన్, ఉపాధ్యాయులు నాగజ్యోతి, లక్ష్మీ నర్సయ్య, అశోక్‌రెడ్డి, మండవ ఉపేందర్, బాలాజి, విజయ్, జానకి రాములు, వెంకటరత్నం, పీఈటి రంగారావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ స్ఫూర్తితో పదేళ్లలో వందేళ్ల ప్రగతికి బాటలు

*కోదాడ రూరల్, జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో పదేళ్లలో వందేళ్ల అభివృద్ధికి బాటలు వేసిన ఘనత సీఎం కెసిఆర్‌దే అని, భారతదేశం ఇదే అభివృద్ధిని కోరుకుంటుందని బిఆర్ఎస్ నియోజకవర్గ మాజీ ఇంచార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని ఉద్యమకారులకు ఆయన మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి యెర్నేని వెంకటరత్నంబాబు, డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణలతో కలిసి 100 మంది నాటి ఉద్యమకారులను పుష్పగుచ్చాలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్బంగా శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ మలిదశ ఉద్యమంలో తనకు అండగా ఉన్న ఉద్యమనాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ముఖద్వారం కోదాడలో పార్టీని బలోపేతం చేయడంలో ముఖ్యపాత్రను పోషించామని తెలియజేశారు. తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి ముఖ్యమంత్రి కెసిఆర్ వారికి తగిన ప్రాధాన్యతను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు, అనంతగిరి జడ్పీటీసిలు బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు, కొణతం ఉమా శ్రీనివాస్‌రెడ్డి, చిలుకూరు ఎంపిపి బండ్ల ప్రశాంతి కోటయ్య, కౌన్సిలర్లు పెండెం లక్ష్మీనారాయణ, తిరిపిశెట్టి సుశీల రాజు, గుండపునేని పద్మ నాగేశ్వరరావు, కందుల మధు, పేరెల్లి కోటి, గరిణె కోటేశ్వరరావు, మద్ది పద్మ వెంకట్‌రెడ్డి, రామ్‌రెడ్డి, నూకల యుగంధర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మండలంలో తెలంగాణ అవతరణ దశాబ్ది వేడుకలు

*మునగాల, జూన్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఇంచార్జి ఎంపీడీవో భూపాల్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జవహర్‌లాల్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లోకేష్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ కార్యాలయంలో, తెలంగాణ తల్లి చిత్రపటానికి, మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, ఆయా కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించిన రెవిన్యూ అధికారులు

*అనంతగిరి, జూన్ 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలోని గ్రామీణ క్రీడా ప్రాంగణం, అదనపు పల్లె ప్రకృతి వనంను శుక్రవారం రెవిన్యూ అధికారులు పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ ఆదేశాల మేరకు అనంతగిరి రెవిన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 778లోఒ గల ప్రభుత్వ భూమి సుమారు 6 ఎకరాలు క్రీడా ప్రాంగణం, అదనపు పల్లె ప్రకృతి వనం, ఖానాపురం గ్రామపంచాయితీ భవనానికి కేటాయించారు. ఈ సందర్బంగా సర్పంచ్ జొన్నలగడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం కేటాయించిన స్థలాన్ని ఈ నెల 19లోపు చదును చేస్తామని అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చుండూరు వెంకటేశ్వర్లు, ఎంపిటిసి గింజుపల్లి రమేష్, తహసీల్దార్ సంతోష్ కిరణ్, ఎంపీవో జగదీష్, ఆర్ఐలు జానిపాషా, గిరిప్రసాద్, కార్యదర్శి అక్షయ్‌తేజ, సర్వేయర్ కనకారావు తదితరులు పాల్గొన్నారు.

## అనురాగ్‌లో టాస్క్ ఆధ్వర్యంలో ఐదు రోజుల శిక్షణా తరగతులు

*అనంతగిరి, జూన్ 2 ప్రభాతవార్త*

స్థానిక అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు టాస్క్ ఆధ్వర్యంలో కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ విభాగం విద్యార్థులకు గత నెల 29 నుండి ఐదు రోజుల పాటు జావా ఫండమెంటల్స్‌పై నిర్వహించిన శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి. ప్రముఖ జావా సబ్జెక్టు నిపుణులు ప్రణయ్ పర్యవేక్షణలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా శిక్షణ ఇచ్చిన అంశాలపై పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి ఒరాకిల్ అకాడమీ వారి సర్టిఫికెట్స్ అందిస్తారని ఆయన తెలిపారు. దీని వలన భవిష్యత్‌లో జరిగే వివిధ స్థాయి క్యాంపస్ సెలక్షన్స్ సందర్బంలో ఇక్కడ నేర్చుకున్న జ్ఞానంతో సర్టిఫికెట్‌కు అదనపు అర్హతలుగా ఉపయోగపడతాయన్నారు. ప్రతి ఒక్కరు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి శివప్రసాద్, టిపివో విద్యాసాగర్



# దశాబ్ద కాలంలో శతాబ్దానికి సరిపడా అప్పులు చేసిన కెసిఆర్

*కోదాడ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త*

ధనిక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణను తొమ్మిదేళ్ల పాలనలోనే అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కెసిఆర్‌దేనని టిడిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ ఓరుగంటి ప్రభాకర్ విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నుండి దశాబ్ద కాలంలో శతాబ్దానికి సరిపోను అప్పులు చేసి ధనిక రాష్ట్రాన్ని దివాళా తీయించారన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం, బిఆర్ఎస్‌కు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు మాత్రమే అభివృద్ది చెందారన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసి వంచించి నియంతలాగా కుటుంబ పాలన సాగిస్తున్నాడన్నారు. రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా దళిత ముఖ్యమంత్రి, దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, ఇంటికొక ఉద్యోగం, అమరవీరుల కుటుంబాలకు రూ. 10 లక్షలు ఇస్తానని ఇచ్చిన హామీలేమయ్యాయని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు వైస్ ఎంపిపి జనపనేని కృష్ణారావు, సాతులూరి



గురవయ్య, గుండు నాగేశ్వరరావు, కొల్లు నర్సయ్య, మైకు నాగులు, మణికంఠ, చింతల కొండలు, దుర్గారావు, సామినేని నరసింహారావు, భాస్కర్, సైదులు, మల్లెల రోశయ్య, జనార్ధన్‌రెడ్డి, ఎలుగూరి సాయి, కాంపాటి గోపి, కాంపాటి శివ, మహేష్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*

మండలంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, తహసీల్దార్ నాగేశ్వరరావు, ఎంఈవో సలీం షరీఫ్, ఏపీఎం రామలక్ష్మి, వైద్యాధికారి విద్యాసాగర్, ఎస్ఐ ఎం. ఏడుకొండలు, వ్యవసాయశాఖ అధికారి రాజగోపాల్‌రావు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సిహెచ్. ధనవిజయలక్ష్మి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సోమయ్య, ట్రాన్స్‌కో ఏఈ సైదా, సింగిల్‌విండో చైర్మన్లు పుట్టా రమేష్, గోసుల రాజేష్, ప్రధానోపాధ్యాయుడు శోభన్‌బాబు, గ్రంధాలయ అధికారి సర్వయ్య, పశు వైద్యాధికారులు అఖిల, రవికుమార్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమ తమ కార్యాలయాల ముందు



జాతీయ జెండాలలను ఎగురవేశారు. అదే విధంగా సర్పంచ్‌లు దేవబత్తిని వెంకటనర్సయ్య, అనసూర్యమ్మ, దొడ్డి మానస, యాతాకుల వీరస్వామి, పగడాల పద్మ ప్రభాకర్‌రెడ్డి, మొక్కా లక్ష్మీవీణ భిక్షపతి, చంద్రయ్య తదితరులు గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు. దశాబ్ది ఉత్సవాల ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యర్రయ్య, ఎంపీవో లింగారెడ్డి, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, ఎంపిటిసిలు, అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

*మునగాల, జూన్ 2 ప్రభాతవార్త*



మండల పరిధిలోని మాధవరం గ్రామంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్రంగా గాయపడిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కోదాడ వైపుకు వెళ్తున్న ద్విచక్రవాహనాన్ని వెనుక నుండి వేగంగా వస్తున్న కారు ఢీకొట్టి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి స్వల్ప గాయాలు ద్విచక్రవాహనంపై ఉన్న దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. విషయాన్ని తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని తీవ్రంగా గాయపడిన దంపతులను 108 అంబులెన్స్‌లో వైద్యశాలకు తరలించారు.

# టెలిలా సర్వీస్ ప్రోగ్రాంపై అవగాహన

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన టెలిలా సర్వీస్ ప్రోగ్రాంపై మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో శుక్రవారం అవగాహన కల్పించారు. సీఎస్‌సీ సెంటర్ నిర్వాహకులు మేకల నాగరాజు ఈ పథకంపై వివరించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ అడ్వకేట్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, పిచ్చయ్య, మహేష్, నాగేశ్వరరావు, వీరబాబు, గామయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ధిక అక్షరాస్యతపై అవగాహన

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*



మండలంలోని చెన్నకేశవాపురం గ్రామంలో శుక్రవారం ఆర్ధిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదాయాన్ని పొదుపు చేసుకోవడం, ఆర్‌బిఐ ప్రవేశపెట్టిన భీమా పథకాలు, సుకన్య సమృద్ధి యోజన, అటల్ పెన్షన్ యోజన తదితర పథకాల గురించి వివరించారు. పథకాలతో కలిగే ప్రయోజనాన్ని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ధిక అక్షరాస్యత కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, గోపి, పంచాయితీ కార్యదర్శి ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘన సన్మానం

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*

మండలంలోని చాకిరాల గ్రామ సర్పంచ్ యాతాకుల వీరస్వామి, పంచాయితీ కార్యదర్శి భూలక్ష్మి, మాజీ సర్పంచ్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాంపల్లి వెంకటేశ్వర్లును శుక్రవారం గ్రామంలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ గ్రామపంచాయితీ అవార్డు వచ్చిన సందర్భంగా వారిని పట్టు శాలువాలతో సన్మానించారు. మరిన్ని అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉషారాణి, రేణుక, నాగేంద్రబాబు, నాగేశ్వరరావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల్లో నిరాశ

*కోదాడ టౌన్, జూన్ 2 ప్రభాతవార్త*



అమరుల త్యాగాలను గుర్తించి నాడు సోనియా గాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని మాజీ ఎమ్మెల్యే నలమాద పద్మావతిరెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలను గుర్తించి తెలంగాణ ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ఘనత సోనియా గాంధీ, కాంగ్రెస్ పార్టీలదేనన్నారు. నేడు రాష్ట్రంలో పరిపాలిస్తున్న బిఆర్ఎస్ పార్టీ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. అన్ని వర్గాల ప్రజలు నిరాశ, నిస్పృహల్లో ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం వందల మంది విద్యార్థులు ప్రాణాలు త్యాగం చేశారని విద్యార్థుల పాలిట శాపంగా బిఆర్ఎస్ పార్టీ మారిందన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు పార సీతయ్య, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కందుల కోటేశ్వరరావు, శ్రీనివాస్‌రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కర్రి సుబ్బారావు, లంకెల నిరంజన్‌రెడ్డి, పిడతల శ్రీను, కాంపాటి శ్రీను, బాగ్దాద్, షమీ, రజనీకాంత్, దావల్, దాదావలి తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ పోటీలో ప్రతిభ చాటిన మండల విద్యార్ధిని

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*

సీఎం కప్ 2023 రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలో మండలానికి చెందిన విద్యార్ధిని ప్రతిభను కనబర్చింది. రామాపురం గ్రామానికి చెందిన విప్పల కావ్య ఈ పోటీలో ప్రతిభను కనబర్చి ప్రశంసా పత్రాన్ని అందుకుంది. ఈ సందర్భంగా కావ్యను స్థానిక ప్రజా ప్రతినిధులు శుక్రవారం అభినందించారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ అనసూయమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి, ఏనుగుల వీరాంజనేయులు, శ్రీనివాసరెడ్డి, రామారావు, నాగిరెడ్డి తదితరులు విద్యార్ధినిని అభినందించారు.

# నిరుద్యోగులకు నిరాశ మిగిల్చిన ప్రభుత్వం

*నడిగూడెం, జూన్ 2 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ సమస్య పరిష్కరించకుండా నిరుద్యోగులకు నిరాశే మిగిల్చిందని మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏపూరి సుధీర్ అన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక నష్టపోతున్నారన్నారు. దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయలు వృధా చేస్తున్నారని ప్రభుత్వాన్ని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారులను అణచివేశారని నీళ్లు, నిధులు, నియామకాలు అమలు జరగడం లేదన్నారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ నేనని, రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వీరాచారి, నాగరాజు, రియాజ్, గోపాల్, శ్రీను, విజయ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# బడుగు వెంకటయ్య సేవలు మరువలేనివి

*రామన్నపేట, జూన్2 ప్రభాతవార్త*



సి.పి.ఐ పార్టీ నాయకులు కామ్రేడ్ బడుగు వెంకటయ్య సేవలు మరవరానివని సి.పి.ఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ తెలిపారు. శుక్ర వారం వెంకటయ్య వర్దంతిని పురస్కరించుకుని సి.పి.ఐ పార్టీ ఆద్వర్యంలో సుభాష్ సెంటర్లో గల ఆయన స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీద, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారం కోసం వెంకటయ్య అనేక పోరాటాలు చేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నాయకులు వీరమళ్ళ వెంకటయ్య, ఊట్కూరి భగవంత, వీరమల్ల ముత్తయ్య, గంగాపురం వెంకటయ్య, రచ్చ యాదగిరి, ఊట్కూరు కృష్ణ, కూనూరు లక్ష్మణ్, పర్సా సుదర్శన్, జగన్నాదం పంతులు, పల్లె మల్లేశం, బడుగు లావణ్యారఘు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన అయ్యప్ప స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీ సత యదేవ సమిత అయ్యప్ప స్వామి దేవాలయ 8వ వార్షిక బ్రహ్మోత్స వాల్లో భాగంగా శుక్రవారం ఆలయంలో గణపతిపూజ, హోమం, సత్యదేవత ఆహ్వాన్, ధ్వజరోణము, ఎల్లమ్మ తేవతకు బోనాల సర్పరణ తదితర కార్యక్రమాలను ఘనంగాని నిర్వహించారు. సాయంర్తం మల్లిదేవ సేన సమేత సుబ్రమాణ్యా స్వామి కల్యాణ వేడుకలను నిర్వహించారు. వేడుకల్లో మున్సి పల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య, ఆలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, మున్సి పల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, నాయకులు గుండు మల్లయ్యగౌడ్, కాంశెట్టి శైలజ–భాస్కర్‌గూప్త, ఆరుట్ల శంకర్, చింతల సాయిలు, తూర్పాటి శంకర్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, మంచికంటి భాస్కర్‌గుప్తా, ఊడుగు రమేష్, కృష్ణారావు, బొడ్డు రాజేఉందర్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, దోర్నాల పాండు, ఆంజనేయచారి, సుక్క సుదర్శన్, కొలను స్వామిదాసు, ఆలయ అర్చకులు ఓంకార శాస్త్రి తదితరులున్నారు.

## ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త*



కెతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్స వంలో భాగంగా శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. మండల పరిషత్ వద్ద ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్, తమశీల్దార్ కారా ్యలయంలో తహశీల్దార్ అశోక్‌రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ యుగేందర్, సింగిల్‌విండోలో చైర్మన్ మెట్టు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచు మల్లగారి భాగ్యలక్ష్మి శ్రీనివాస్‌గుప్తా, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు జెండాలను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో జెడ్పీటిసి గోళి ప్రణిత పింగల్‌రెడ్డి, వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు గోరుకంటి బాలచందర్, మండల కో–ఆప్షన్ సభ్యుయు ఎండి.అక్బర్, మార్కెట్ డైరెక్టర్లు చీర ఐలయ్య, సుధాకర్‌రెడ్డి, ఉప సర్పంచు దస్తగిరి, మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి చింతల సుదర్శన్‌రెడ్డి తదితరులున్నారు.

## ఎయిమ్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

*బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త*



బీబీనగర్ మండల కేంద్రంలోని సంజీవయ్య కాలనీలో ఎయిమ్స్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో కాలనీ వాసులు పాల్గొని వివిధ రకాల పరీఓలను చేయించుకున్నారు. ఉచితంగా సమకూర్చిన మందులను అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ 15 రోజులకు ఒక్క సారి బీబీనగర్‌లో క్యాంపులు నిర్వహిస్తామన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్థోపెటిక్ డా॥శ్రీధర్, జనరల్ డా॥శివరామ్, డా॥రమ్య, ఎంఎస్‌డబ్ల్యూ సాయిప్రసాద్, పొట్ట నవీన్‌కుమార్, పొట్ట వెంకటేశం, పొట్ట మహేష్, వంగూరి ఉపేందర్, తిక్క నరేష్, గోసుకొండ మహేష్ తదితరులున్నారు.

# బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటు ఐఎఫ్‌టియు , ఆధ్వర్యంలో గడ్డిపల్లిలో రాస్తారోకో

*గరిడేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త*




మహిళా రేజర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బ్రిజ్ భూషణ్‌ని అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తు గరిడేపల్లి మండలం గడ్డిపల్లి లో గరిడేపల్లి సూర్యాపేట ప్రధాన రహదారిపై ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు కామళ్ల నవీన్ మాట్లాడుతు కేంద్ర కమిటి పిలుపు మేరకు బ్రిజ్ భూషణ్‌ను అరెస్టు చేయాలంటు రాస్తారోకో చేపట్టినట్లు తెలిపారు. ఒలంపిక్స్ కామన్ సైన్స్ ఎప్స న్ తదితర క్రీడా పోటీలలో పాల్గొని దేశానికి స్వర్ణసిల్వర్‌తో పాటు అనేక పథకాలను సాధించిపెట్టిన మహిళా రేజర్స్ పై బిజెపి ఎంపి బ్రిడ్జ్ భూషణ్ సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడటాన్ని ప్రజాసంఘాలన్ని తీవ్రంగా ఖండించాలని కోరారు. ఇలాంటి కిరాతక చ్యలకు పాల్పడిన బిజెపి ఎంపిని కేంద్రంలోని మోడి ప్రభుత్వం నేటికి ఆరెస్టు చేయకపోవడాన్ని చూస్తుంటే బేటి బచావో బేటి బడాహో అనే మోడి నినాదం ఒట్టి బూటకం అని తేలిపోయిందని అన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి లైంగిక వేధింపులకు పాల్పడిన భూషణ్ ని వెంటనే అరెస్టుచేసి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాస్తారోకో చేయడంతో ఇరువైపుల వాహనాలు కోద్దిసేపు నిలిచిపోయాయి. కార్యక్రమ ంలో ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు తురక శ్రీను, బివోసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తుల సైదులు, దుండుగుల నాగయ్య, నంది పాటి శ్రీను, ఇటుకల సుజాత, నందిపాటి భూలక్ష్మి, రేణుక, వెంకన్న, పిచ్చయ్య, శేఖర్, రేణుక, గోపయ్య, వెంకటేశ్వరు ్లు, సురేష్, నరేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

*గరిడేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త*

మండలంలో అన్ని గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్స వం వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన గరిడేపల్లి ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు కెసిఆర్ పాలనలో బంగారు తెలంగాణ సాధించటం ఖాయమన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధిలో దూసుకెళ్తున్న తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రజల ఇచ్చిన సహకారంతోనే కెసిఆర్ సారధ్యంలో ఇదంతా సాధ్యమయ్యిదన్నారు. తెలంగాణ రాష్ట్రం మరింత బలోపేతం కావాలంలే కెసిఆర్‌కు ప్రజల సహకారం ఇదేవిధంగా కొనసాగాలని కోరారు. మండలంలోని అన్ని ప్రభుత్వం, ప్రైవేటు కార్యాలయాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో, సహకార సంఘాల కార్యాలయాల్లో , గ్రంథాలయాల్లో రాష్ట్ర అవతరణ దినోత్స వం సందర్భంగా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, ఛైర్మన్‌లు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి పోరెడ్డి శైలజ, వైస్ ఎంపిపి గుత్తికొండ ప్రమీల ఎంపిడివో వనజ, తహసిల్దార్ కార్తీక్‌తో పాటు పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, వివిధ శాఖాకార్యాల అధికారులు, సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చౌటుప్పల్‌లో ఘనంగా తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*చౌటుప్పల్, జూన్ 2 ప్రభాతవార్త*



చౌటుప్పల్ మండల వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పల్లె పల్లెలో.. వాడ వాడలో మువ్వోన్నెల జెండాలను ఎగురవేశారు. చౌటుప్పల్ డివిజన్ రెవిన్యూ కార్యాలయంలో ఆర్డిఓ వెంకట ఉపేందర్‌రెడ్డి, జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు ఆవరణలో జడ్జీ మహతి వైష్ణవి, తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ పల్‌రెడ్డి శ్యామ్‌సుందర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ముందు ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, మున్సి పల్ కార్యాలయం ముందు మున్సి పల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, పోలీస్ స్టేషన్‌లో పోలీస్ ఇన్స్ పెక్టర్ దేవేందర్, సింగిల్‌విండో కార్యాలయంలో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు ఎఓ ముత్యాల నాగరాజు, శాఖా గ్రంధాలయంలో వద్ద చైర్మెన్ ఊడుగు మల్లేశంగౌడ్‌లు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాలు, కార్మిక సంఘాల కార్యాలయాల ముందు జాతీయ పతాకాలను ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో మాజీ ఎంపిపిలు, జెడ్పీటిసిలు, మాజీ సర్పంచులు తదితరులున్నారు. అదే విధంగా వివిధ గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మిఠాయిలు పంపిణీ చేశారు.



## బిఎస్‌పి ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త*



బహుజన రాజ్యం రావడం కోసం ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని బిఎస్‌పి నియోజకవర్గ ఇంచార్జీ అందోజు శంకరాచారి అన్నారు. నియోజవకర్గ స్థాయి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం నారాయణపురంలో నిర వ్వహించారు. ఆ సందర్భంగా అమరవీరుల స్తూపం, చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. రానున్న ఎన్నికల్లో ప్రగతి భవన్‌లో బిఎస్‌పి జెండా ఎగురడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్‌పి నాయకులు కత్తుల పద్మ, పల్లె లింగస్వామి, పరమేష్, ఏర్పుల అర్జున్, కత్తుల నర్సింహా, ఎర్రోళ్ల వెంకటేశం, వంగూరి శ్రీశైలం, సుభాష్ తదితరులున్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్ల పరిశీలన

*సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 3న నారాయణ పురంలో నిర్వహించే రైతు ఉత్స వాల ఏర్పాట్లను స్థానిక రైతు వేధిక వద్ద శుక్రవారం జెడ్పీ సిఇఓ కృష్ణారెడ్డి, స్పెషల్ ఆఫీసర్ మాన్య నాయక్‌లు సందర్శించి పరిశీలించారు. రైతులతో కలిసి నిర్వహించే వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు శికిలమెట్ల శ్రీహరి, వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులున్నారు.

# తెలంగాణ తెచ్చింది...ఇచ్చింది కాంగ్రెస్ పార్టీయే

తెలంగాణ తల్లి సోనియాగాంధీ - ఉషయ్య

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



తెలంగాణ అమరవీరుల త్యాగాలపై సాధించు కున్న తెలంగాణలో ప్రతి వర్గానికి న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీయే మళ్ళీ అధికారం లోకి రావాలని, తెలంగాణ ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నార్కట్‌పల్లి మండల కేంద్రంలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభి .షేకం నిర్వహించి మాట్లాడారు. తెలంగాణలో రగులుతున్న ప్రత్యేక రాష్ట్ర కాంక్షను గుర్తించి ప్రతిపక్షాలను ఒప్పించి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు బిల్లును ఆమోదింపచేసి తెలంగాణ ఆవిర్భావానికి కృషి చేసిన దేవత సోనియా గాంధీ అని ఆయన అన్నారు. ఎంతో మంది అమరవీరులు అసువులు బాసినా ప్రత్యేక రాష్ట్రంలో పూర్తి అభివృద్ధికి ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలనే కృత నిశ్చయంలో ఉన్నారని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సాధనకు కృషి చేసిన అమరవీరులకు, ఉద్యమకారులకు పాదాభివందనం చేస్తూ తెలంగాణ ప్రజలకు ఆవిర్భావ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏ.పి.లింగోటం సర్పంచ్ నూకల శంకర్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు జెర్రిపోతుల భరత్, మాజీ ఎంపిటిసి ఐతరాజు యాదయ్య, సీనియర్ నాయకులు యానాల రాంరెడ్డి, బొంబాయి నర్సింహ్మా, వేముల సత్తయ్య, ముద్దం నర్సింహ్మా, వేముల వెంకన్న,పల్లె నరేందర్ , దోసపాటి కోటయ్య, నంద్యాల మధుసూదన్ రెడ్డి, చిక్కుల శివ, సూర ఆంజనేయులు, వారాల రమేష్, వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు శ్రీపతి గణేష్, పులిజాల రవికుమార్,మేడబోయిన నాగరాజు, జిల్లా చిన్న, షేక్ షరీఫ్, రెడ్డిపల్లి వెంకన్న, రాచకొండ సాయి, అఖిల్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు,దళిత గిరిజన, మైనార్టీ, యూత్ నాయకులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్కడున్నా ప్రజలకు చేరువలో

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



దేశంకాని దేశంలో ఉండి కూడా తన సొంత మండలంలో తన అభిమానులకు ఎల్లవేళలా వెన్నంటి ఉండి కాపాడుకుటారని కోమటిరెడ్డి మరోసారి నిరూపించారు. మండలంలోని కొండపాకగూడెం గ్రామానికి చెందిన గుండెబోయిన రామలింగం వారం కోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై నల్లగొండ సంకల్ప హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. శుక్రవారం విషయం తెలుసుకున్న భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి అమెరికాలో ఉండి కూడా రామలింగం ఆస్పత్రి నుండి డిస్చార్జ్ అవుతున్న నేపధ్యంలో బిల్లు రూ.1.05 లక్షలను మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ద్వారా అందించారు. అక్కడ ఉండి కూడా తనకు అండగా ఉన్న కోమటిరెడ్డికి రామలింగం మరియు అతని కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక సహాయం అందజేసిన వారిలో గ్రామ సర్పంచ్ కొమ్మునబోయిన మల్లేష్, యల్లారెడ్డిగూడెం ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



మండలంలోని తొండల్‌వాయి గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్, రూ.15 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి నరేందర రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గంలోని అన్ని గ్రామాల్లో కూడా మౌళిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు. గ్రామంలో పెండింగ్‌లో ఉన్న సిసి రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు, అసంపూర్తిగా ఉన్న ఎల్లమ్మ దేవాలయ నిర్మాణానికి తన వంతుగా లక్ష రూపాయలు విరాళంగా ఇస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామస్థులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జెండా పండుగ

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**

అమవీరుల త్యాగఫలం, మలిదశ పోరాటంలో సాధించుకున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండలమంతటా ఘనంగా నిర్వహించుకున్నారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో, ప్రభుత్వ, ప్రైవేటు కార్యా లయాల్లో, పాఠశాలల్లో జెండా పండుగలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో, ఎమ్మార్వో, ఎంపిడిఒ, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో త్రివర్ణ పతకాలను ఆవిష్కరించారు. తహశీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో సైదులు జాతీయపతాకావిష్కరణ నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో నార్కట్‌పల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి జాతీయపతాకావిష్కరణ చేసి అందరికీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తొమ్మిది సంవత్స రాలుగా



రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సారధ్యంలో సాధించిన అభివృద్ధి గురించి మాట్లాడుతూ దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిపారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపిడిఓ యాదగిరి, స్థానిక సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకటేశ్వర్లు, ఎంపిటిసిలు రాజిరెడ్డి, శ్రీధర్ పావని, పుల్లెంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య, స్థానిక నాయకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**రామన్నపేట, జూన్2 ప్రభాతవార్త**



మండలంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు ఆంజ నేయులు జాతీయ జెండాను ఆవిష్కరించగా సిరిపురం గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచి అప్పం లక్ష్మీనర్సు, బోగారం గ్రామ పంచాయితీ ఆవరణలో సర్పంచి అంతటి పద్మరమేష్, వెల్లంకిలో సర్పంచి ఎడ్ల మహేందర్‌రెడ్డి, ఎన్నారంలో సర్పంచి మెట్టు మహేందర్‌రెడ్డి, జనంపల్లిలో సర్పంచి రేఖ యాదయ్య, మునిపంపులలో సర్పంచి యాదాసు కవితాయాదయ్య, నిధాన్‌పల్లిలో సర్పంచి గుత్తా నర్సింహారెడ్డి, పల్లివాడలో సర్పంచి కడమంచి సంధ్యస్వామిలు, ఆయా గ్రామాల్లో ఉన్న రైతు వేదికల ఎదుట రామన్నపేట, వెల్లంకి, మునిపంపులలో రైతుబంధు సమితి మండల అధ్యక్షులు బొక్కా మాధవరెడ్డిలు జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్రంలో సాధించిన ప్రగతిని ఈ సందర్భంగా వారు వివరించారు.

## ప్రజల సేవలో తత్పరులు

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలతో ఆప న్నులకు సహాయం చేస్తున్న యువ నేత మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టాలని స్థానిక ఎస్సై సైదాబాబు అన్నారు. శుక్రవారం చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ నియోజక వర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తనయుడు చిరుమర్తి మనోజ్ జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన పాల్గొని మనోజ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## గొల్ల కురుమ సోదరులకు గొడుగులు పంపిణీ చేసిన రమేశ్ గౌడ్

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామానికి చెందిన గొల్లకురుమ సోదరులకు స్థానిక యువ నేత మాదగోని రమేశ్ గౌడ్ గొడుగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలం వడదెబ్బకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారికి కొంతలోకొంత ఉపశమనం కలిగించడానికే గొడుగులను పంపిణీ చేస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో గ్రామానికి చెందిన గొల్ల కురుమలు సాగర్ల మల్లయ్య, సాగర్ల చంద్రయ్య, మల్లయ్య, సత్తయ్య, శంకర్ , లింగస్వామి, గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

## తనయునికి జన్మదిన వేడుకలలో ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త**



చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ద్వారా ఆపన్నులకు ఆర్థిక చేయూతనందిస్తున్న తన కుమారుడు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ మనోజ్‌కుమార్ జన్మదినం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో నియోజకవర్గ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నిండునూరేళ్ళు ఆయురా రోగ్యాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. అంతకుముందు చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు వేదాశీర్వచనములను, స్వామి వారి తీర్థ ప్రసాదములు, శేషవస్త్రాలను అందజేశారు. కార్యక్రమాలలో జిల్లా గ్రంధా లయ సంస్థ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి,ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దోసపాటి విష్ణుమూర్తి,మేడి శంకర్, మేకల రాజిరెడ్డి,దుబ్బాక శ్రీధర్, పుల్లెంల వెంకట ,బొబ్బిలి శ్రవణ్, బొబ్బిలి దేవేందర్,మట్టిపల్లి రాజు, జెనిగె నాగరాజు, రాగిరి శివశంకర్, నడింపల్లి నాగరాజు, బండారు శ్రీనివాస్, శాంతి కుమార్,వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు , యువనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు సన్మానం

నిడమనూరు, జూన్ 2 ప్రభాతవార్త



నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది సుద్దుల సైదులు కూతురు హర్షిత 10వ తరగతిలో 9.5 జీపీఏ, బాతుకు నాగయ్య కూతురు యామిని ఇంటర్‌లో 966 మార్కులు సాధించి ప్రతిభను చాటుకోవడంతో శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ మర్ల చంద్రారెడ్డి విద్యార్థులను శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. భవిష్యత్‌లో ఉన్నత చదువులు చదివి ప్రతిభ కనబర్చి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి తోట చందర్‌రావు, సూపర్‌వైజర్ మౌనిక, రమాదేవి, అనిత సిబ్బంది పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

మర్రిగూడ, జూన్ 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ శుక్రవారం మండల కేంద్రంలో తెలంగాణను ఇచ్చిన సోనియా గాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు సిరపంగి శ్రీనివాస్, మాదగోని కృష్ణయ్య, నక్క తిరుపతయ్య, బేత వెంకటేశు, నాగార్జున, శేఖర్, కాలింగు నరసింహ, నక్క కిరణ్, వెంకటేష్, దేవేందర్, రవీందర్‌రెడ్డి, శ్రీకాంత్, కోటం శ్రీనివాస్ యాదవ్, సూరి రమేష్, మాధవన్, మహేష్‌గౌడ్, దాసరి నరసింహ, కృష్ణయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

మర్రిగూడ, జూన్ 2 ప్రభాతవార్త



మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పలు ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయితీల్లో ఘనంగా నిర్వహించారు. ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి, తహసీల్దార్ దేవులపల్లి వెంకటేశ్వర్లు, సర్పంచ్ నల్ల యాదయ్యగౌడ్, ఎస్ఐ రంగారెడ్డి, ఆయా గ్రామాల్లో సర్పంచ్‌లు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు

చందంపేట,2జూన్,ప్రభాతవార్త:



చందంపేట మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో దేవదాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ముక్తార్ , ఆర్ఐలు నజీర్, వీఆర్ఏలు ఇమామ్, కొండల్ ,పెద్దయ్య, పర్వతాలు, అంజయ్య, కంప్యూటర్ ఆపరేటర్ రాందాస్, అనిల్ ,తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవం

మర్రిగూడ, జూన్ 2 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎరుగండ్లపల్లి గ్రామంలో ఈ నెల 3, 4 తేదీల్లో బొడ్రాయి ప్రథమ వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ మాడెం శాంతమ్మ వెంకటయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. 4న బొడ్రాయి అమ్మవారికి బోనాలను సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకలు

కొండమల్లేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి, ఎంపిడిఓ బాలరాజు రెడ్డి, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మహేందర్ రెడ్డి, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వీరబాబు, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ కుంభం శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ గంధం సురేష్; రైతువేదిక రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, రైతు సహకార సంఘంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ కృష్ణమూర్తి సిఈఓ పల్లా తిరుపతిరెడ్డి జెండా ఎగురవేశారు. ఈకార్యక్రమంలో ఉక్కురు వేమన్‌రెడ్డి, పెద్దిశెట్టి సుధాకర్, బొడిగె శంకర్ గౌడ్, గుమ్మడిపల్లి జనార్ధన్ వస్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఛార్‌దామ్ యాత్రకు వెళ్లి రిటైర్డ్ ఆర్‌టిసి కండక్టర్ మృతి

కొండమల్లేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన రిటైర్డ్ ఆర్‌టిసి కండక్టర్ మారం మురళి(75) ఛార్‌దామ్ దైవదర్శనానికి వెళ్లి శుక్రవారం మృతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మే 27వ తేదీన మండల కేంద్రానికి చెందిన కండె చంద్రయ్య కుటుంబ సభ్యులతో కలిసి దైవ దర్శనానికి యాత్రకు వెళ్లినట్లు మృతుని కుమారుడు వెంకటేశ్వర్లు తెలిపారు. యాత్రకు వెళ్లినప్పటి నుంచి ప్రతిరోజు తమతో ఫోన్‌లో మాట్లాడి యోగక్షేమాలు తెలిపేవారు. కానీ గురువారం మురళికి ఫోన్‌చేయగా స్విచ్ ఆఫ్ అని సమాధానం రావడంతో



అతనితోపాటు వెళ్లిన కండె చంద్రయ్యకు ఫోన్‌చేసి మాట్లాడగా ఇంతలోనే గురువారం రోజు మేమంతా గదిలో ఉండగా ఒక్కడే గుర్రంపై దేవాలయం సందర్శనకు వెళ్లాడని రాత్రి వరకు రాలేదని మురళికి ఫోన్ చేస్తే కలవడం లేదని తెలిపారు. ఇంతలోనే శుక్రవారం మధ్యాహ్నం మృతిచెందిన వార్త వచ్చిందని అతని కుమారుడు వెంకటేశ్వర్లు తెలిపారు. అకాల మృతిచెందిన మారం మురళి కుటుంబాన్ని రైతుబంధు మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌గౌడ్, జడ్‌పిటిసి సలహాదారుడు పసునూరి యుగేంధర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, ఉపసర్పంచ్ గంధం సురేష్, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

## పంట రుణమాఫీ ఎప్పుడు..

### ....కాంగ్రెస్ నాయకులు జాలె నరసింహరెడ్డి

చందంపేట,2జూన్,ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రకటించిన పంట రుణ మాఫీ కోసం రైతులు ఎదురు చూస్తున్నారని ,పంట రుణ మాఫీ ఎప్పుడు అని పిఏసిఎస్ చైర్మన్ జాలె నరసింహ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చందంపేట మండలంపోలేపల్లి స్టేజి వద్ద విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇప్పటికీ రుణవిముక్తి జరగకపోవడంతో వారిలో నిరాశ నెలకొందని, మాఫీ వర్తిస్తుందని ధీమాతో ఉన్న రైతులు రెండేళ్లుగా వడ్డీలు చెల్లిస్తూ ఖాతాలు రెన్యువల్ చేస్తున్నారన్నారు. అసలు రాష్ట్ర ప్రభుత్వ పంట రుణ మాఫీ చేస్తుందా లేదా అనే ఆందోళనలో రైతులు ఉన్నారని ,మండలంలోని రైతుల్లో గందరగోళం నెలకొందని తెలిపారు. 2018 డిసెంబర్‌లోపు లక్షలోపు ఉన్న రైతులకు మాఫీ చేస్తానని ఎన్నికల ముందు ప్రకటించి రుణమాఫీ ముచ్చటే లేదని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఎలాంటి స్పష్టమైన ఆదేశాలు ఇవ్వకపోవడంతో రైతులు బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందని ఆయన వాపోయారు. వెంటనే ప్రభుత్వ పంట రుణాలు మాఫీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒకే దఫాలో రైతులకు రుణ మాఫీ చేసిందని గుర్తు చేశారు. మళ్లీ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల వరకు రుణ మాఫీ జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ డైరెక్టర్ లచ్చిరాం నాయక్, నాయకులు బద్యానాయక్, తిరుపతిరెడ్డిరాములు, శ్రీధర్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకురాలు పుట్టినరోజు వేడుకలు

పెన్‌పహాడ్, జూన్ 2, ప్రభాతవార్త:



మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకురాలు, పీఏసీఎస్ డైరెక్టర్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్‌రెడ్డి పుట్టినరోజు వేడు కలను బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆమె పుట్టిన రోజు పురస్కరించుకొని శాలువాలు కప్పి సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పేదలకు పండ్లు పంపిణీ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్ణ మాట్లాడుతూ తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, గార్లపాటి శ్రీనివాస్‌రెడ్డి, నల్లపు శ్రీనివాస్, దొంగరి గోవర్ధన్, రణపంగ సైదులు, గుండు సతీష్, జూకూరి బాగ్యమ్మ, నర్సయ్య, గుండు మణిదీప్, కొన్నే వెంకన్న, దొంగరి సత్యనారాయణ, రాములు పాల్గొన్నారు.

## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

త్రిపురారం,2జూన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలోఎంపిపి అనుముల పాండమ్మ జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ నెల 2నుండి 22 వరకు దశాబ్ది ఉత్సవాల వేడుకలను స్థానిక ప్రజా ప్రతినిధులు,అధికారుల సహకారంతో స్వఛందంగా ప్రజా భాగస్వామ్యంతో పండుగ వాతావరణంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు,అన్ని గ్రామ పంచాయితీ కార్యాలయాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో ,మామిడి తోరణాలతో సుందరంగా, ప్రత్యేకంగా అలంకరించి,జాతీయ జెండా ఆవిష్కరించి,అమరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి ధనావత్ భారతి,ఎంపిడివో ఆర్ అలివేలు మంగమ్మ,వైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య, ఎంపిటిసి చిలుముల బుచ్చమ్మ, డిసిసిబి డైరెక్టర్ ధనావత్ జయరాం నాయక్ ,నాయబ్ తహసీల్దార్ గాదె సైదులు,ఎంపివో దూపాటి భిక్షం రాజు, ఏపిఓ సూర నాయక్, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యుత ,రైతువేదిక,పోలీస్‌స్టేషన్, ఎన్ఎస్‌వి, పాక్స్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, తదితర ప్రభుత్వ కార్యాలయాలలో ,గ్రామ పంచాయితిలలో దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## సోనియాగాంధీ ఋణం తీర్చుకుందాం

### .....ధనావత్ బాస్కర్ నాయక్

త్రిపురారం,2జూన్, ప్రభాతవార్త :





తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి ప్రత్యేక తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ ఋణం తీర్చుకునే సమయం ఆసన్నమయిందని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్ నాయక్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమళ్ల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంఒల జాతీయ జెండా ఆవిష్కరించి ,సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక రాష్ట్రంలో ఒకే కుటుంబం మాత్రమే అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని సాగనంపి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ,జెడ్‌పిటిసి ధనావత్ భారతివైస్ ఎంపిపి అవిరెండ్ల మట్టయ్య,నాయకులు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి,హుస్సేన్,సోమయ్య, చిలుముల శ్రీను, పద్మ, పిబి శ్రీనివాస్, బొల్లం సైదులు, పిబి రవి, పందు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు









మిర్యాలగూడక్రైం/రూరల్ జూన్ 2 ప్రభాతవార్త

మిర్యాలగూడ నియోజకవర్గ వ్యాప్తంగా శుక్రవారం తెలంగాణ అవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు జాతీయ జెండా అవిష్కరించి అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, మోసిన్‌అలీ, పెండ్యాల పద్మ, నామిరెడ్డి యాదగిరిరెడ్డి, మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), డిఎస్‌పి వెంకటగిరి, కమిషనర్ రవీంద్రసాగర్, రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, డిసిసిబి డైరెక్టర్ బంటు శ్రీనివాస్, మగ్ధూంపాషా, చిట్టిబాబునాయక్, మదార్‌బాబా, పెద్ది శ్రీనివాస్‌గౌడ్, ఇలియాస్, పునాటి లక్ష్మినారాయణ, ఖాదర్, సాధినేని శ్రీనివాస్‌రావు, గోవిందర్‌రెడ్డి, నందకిషోర్‌యాదవ్, దైద సోముసుందర్, మాజీద్, సర్పంచ్ బారెడ్డి అశోక్‌రెడ్డి, షోయబ్, బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ, ఏడుకొండలు, బిఆర్‌ఎస్ పట్టణ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, జానీ, హబీబ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో జాతీయ జెండాను మిర్యాలగూడ ఆర్డీఓ బి.చెన్నయ్య అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి, డిఎస్‌పి వెంకటగిరి, మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, తహశీల్దార్ అనిల్‌కుమార్, డిప్యూటీ తహశీల్దార్ హాజీ, సిఐలు రాఘవేందర్, నర్సింహ్మారావు, ముత్తినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..**

రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను మిర్యాలగూడ ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, కో-అప్షన్ సభ్యులు మోసిన్‌అలీ, మండల బిఆర్‌ఎస్‌పార్టీ అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, గడగోజు ఏడుకొండలు, ఎంపిఓ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, కార్యాలయ, ఉపాధిహామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సోనియాగాంధి చిత్రపటానికి పాలాభిషేకం:**

తెలంగాణ అవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి రాజీవ్‌భవన్‌లో జాతీయ జెండా అవిష్కరించారు. అనంతరం రాజీవ్‌చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్‌నాయక్, మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌ఆర్), వేములపల్లి ఎంపిపి సునీతకృపయ్య, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, చిరుమర్రి కృష్ణయ్య, తమ్మడబోయిన అర్జున్, శేఖర్‌రెడ్డి, అరీప్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

**టిడిపి అధ్వర్యంలో..**

తెలంగాణ అవిర్భావ దినోత్సవం వేడుకలను టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి బంటు వెంకటేశ్వర్లు, పట్టణ పార్టీ కన్వీనర్ వడ్డెబోయిన శ్రీనివాస్, నసీరొద్దీన్‌బాబా, చిలుకల వెంకన్నయాదవ్, గోపాలకృష్ణ, అంజిబాబుయాదవ్, మచ్చ సైదులు, గణేష్, వెంకటేశ్వర్లు, అనంతరాములు, రమేష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**కెఎన్‌ఎం డిగ్రీకళాశాలలో..**

ప్రిన్సిపల్ బిక్షమయ్యగౌడ్ అధ్యక్షతన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. నీళ్లు, నిధులు, నియామకాలతో పాటు సాంస్కృతిక సామాజిక వైభవం కోసం దశాబ్ధాల తరబడి పోరాటం చేసి తెలంగాణ సంపాదించుకున్న గోప్ప రోజన్నారు. ఈ కార్యక్రమంలో రామిరెడ్డి, వెంకటరమణ, ప్రాన్సిస్, శ్రీను, నర్సింగ్ కోటయ్య, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మేడి పుష్పలత శంకర్ జాతీయ పతాకావిష్కరణ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధనకు కృషి చేసిన అమరవీరుల పట్ల గరవంగా 2 నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ వడ్డె భూపాల్ రెడ్డి, వార్డు సభ్యులు, స్థానిక నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి స్థలాల కోసం దరఖాస్తుల స్వీకరణ

బీబీనగర్, జూన్ 2 ప్రభాతవార్త

బీబీనగర్ మండలంలోని రావిపహాడ్, చిన్నరావుపల్లి, నీల్ల తండా గ్రామాల్లో ఇంటి స్థలాల కోసం ఈ నెల 5వ తేదీ సాయంత్రం వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ అశోక్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లోని నివాసం ఉంటూ దారిద్ర రేఖకు దిగువన ఉన్న, గతంలో లబ్ది పొదంని, తెల్ల రేషన్ కార్డు కలిగిఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తులను స్వీకరించి వాటిని పరిశీలించిన తర్వాత లాటరీ ద్వారా రిజర్వేషన్ల వర్తింపుతో ఎంపిక చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## ఘనంగా తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, జూన్ 2 ప్రభాతవార్త



సంస్థానారాయణపురం మండలంలో తెలంగాణ దశాబ్ది ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి గుత్తా ఉమాదేవి ప్రేమ్‌చందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. సిఎం కేసిఆర్ ఆదేశాల మేరకు ఈ నెల 22వ తేదీ వరకు ఉత్సవాలను గ్రామ గ్రామాన నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం, ఎంపిడిఓ, తహశీల్దార్, మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు తదితరులున్నారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

నిడమనూరు, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండలంలోని నిడమనూరు, ముప్పారం, ఊట్కూరు, ఐకెగూడెం, రేగులగడ్డ రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ముని కృష్ణయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతులు, రైతు కూలీలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## విద్యుత్ దీపాల కాంతులతో వెలుగులు

### విరాజిల్లుతున్న ఎంపిడిఓ కార్యాలయం

మిర్యాలగూడ రూరల్, జూన్ 2 ప్రభాతవార్త



మిర్యాలగూడ ఎంపిడిఓ కార్యాలయం విద్యుత్ దీపాల కాంతులతో వెలుగులు విరాజిల్లుతుంది. రాష్ట్ర వేళల్లో చూస్తే కళ్లు మిరుమిటు గొల్పుతున్నాయి. అకర్షణీయంగా కనిపిస్తోంది. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యుత్ దీపాలతో కార్యాలయాన్ని అలంకరించినట్లు మిర్యాలగూడ ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు.

## రైతు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

మఠ్రిగూడ, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు మండలంలోని మఠ్రిగూడ, అంతంపేట, తమ్మడపల్లి, ఖుదాభక్షుపల్లి, లెంకలపల్లి, దామెర భీమనపల్లి, యరుగండ్లపల్లి గ్రామాల్లోని రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి స్పందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఆయా క్లస్టర్ల పరిధిలోని రైతులు, రైతు కూలీలు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఎరుగండ్లపల్లి కంఠమహేశ్వరస్వామి ఆలయంలో శివలింగ విగ్రహ ప్రతిష్ట

మఠ్రిగూడ, జూన్ 2 ప్రభాతవార్త



మండలంలోని ఎరుగండ్లపల్లి కంఠమహేశ్వర స్వామి ఆలయంలో నేడు నూతన శివలింగ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 24వ తేదీకు ఒకటి, రెండు రోజుల ముందు ఆలయంలోని శివలింగాన్ని గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసిన విషయం గ్రామస్తులకు, గౌడ సంఘం కులస్తులకు తెలిసిన విదితమే. గ్రామానికి చెందిన గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతన శివలింగ విగ్రహ ప్రతిష్టాపనకు నేడు వేదపండితుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ సంఘం సభ్యులు, కౌండిన్య గోత్రం సభ్యులు, భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని గ్రామ గౌడ సంఘం సభ్యులు కోరారు.

## సోనియా గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

నడగూడెం, జూన్ 2 ప్రభాతవార్త



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రామాపురం గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోనియా గాంధీ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది సోనియా గాంధృ అని, తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, నర్సింహరావు, వెంకటప్పారెడ్డి, గోవిందు, మొహినుద్దీన్, సురేష్, వెంకన్న, భార్గవ్, పవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్రం - మంత్రి జగదీశ్వర్ రెడ్డి



నార్కట్‌పల్లి, జూన్ 2 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రం అమరుల త్యాగఫలం అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నిర్వహిస్తున్న దశాబ్ది వేడుకల్లో భాగంగా తెలంగాణ కోసం పోరాడిన తొలిదశ ఉద్యమకారుల కకుటుంబాలను పూర్యాపేట జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో ఆయన ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా ప్రస్తుతం నార్కట్‌పల్లిలో నివసిస్తున్న సూర్యాపేట జిల్లా ఎండ్లపల్లి గ్రామానికి చెందిన దేవశెట్టి మధుసుధన్ రావు పోరాట స్ఫూర్తిని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి దేవరశెట్టి శారదాంబను ఘనంగా సత్కరించి అభివాదం చేశారు. ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచిన ఉద్యమకారులు సూర్యాపేటకు చెందినవారుకావడం ఎంతో సంతోషంగా ఎందని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఒక్కరినీ గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకట్రావ్, శాసన సభ్యులు బొల్లం మల్లయ్య, గాదరి కిశోర్, సైదిరెడ్డి, జడ్పీ చైర్మన్ బొజ్జ దీపిక, మున్సిపల్ చైర్మన్ అన్నపూర్ణ పలువురు ఆమెను సన్మానించారు.

## ప్రింట్, ఎల్రక్టానిక్ మీడియా క్రికెట్ విజేతలకు కప్పులు అందజేసిన ప్రభుత్వ విఫ్, కలెక్టర్



**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దశాబ్ది దినోత్సవాల సందర్భంగా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల మధ్య జరిగిన క్రికెట్ మ్యాచ్‌లో విజేతలైన టీం సభ్యులకు ఉత్సవాలలో భాగంగా ప్రభుత్వ విఫ్, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతిలు కప్పులను అందజేశారు. కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి, రాష్ట్ర ఆయిల్‌ఫెడ్ చైర్మన్ మరియు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడనఇడ, డీసీపీ రాజేష్‌ఛంద్ర, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ థివారీ, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

## తెలంగాణ మరింత అభివృద్ధి సాధించాలి

**-జిల్లా కోర్టులో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం దశాబ్ది ఉత్సవాలను భువనగిరి కోర్టులో ఘనంగా జరిగాయి. జిల్లా ప్రధాన న్యాయమూర్తి బాలభాస్కరరావు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి ప్రారంభించారు. భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య, బార్ అసోసియేషన్ ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం కోర్టు ఆవరణలో ఏర్పాటు సమావేశాన్ని న్యాయమూర్తులు, న్యాయవాదులు, జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు వి.బాలభాస్కర్‌రావు పదవి విరమణ పొందిన అదనపు జిల్లా న్యాయమూర్తి నిమ్మ నారాయణ, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి కే.మారుతీదేవీ, ప్రధాన సీనియర్ సివిల్ సడ్జీ కే.మురళిమోహన్, అదనపు సీనియర్ సివిల్ జడ్జీ కే.దశరథ రామయ్య, ప్రధాన జూనియర్ సివిల్ జడ్జీ డి.నాగేశ్వరరావు అదనపు జూనియర్ సివిల్ జడ్జీ జీ.కవిత తెలంగాణ సాధనలో పోరాడిన జ్ఞాపకాలను పంచుకుని తెలంగాణ ఇంకా అభివృద్ధి జరగాలని, దీనికి తెలంగాణ ప్రజలు అంతా భాగస్వాములు కావాలని కోరారు. న్యాయవాదుల సంఘం కార్యదర్శి సీ.హెచ్.రాజశేఖర్‌రెడ్డి, న్యాయవాదులు, ఎక్స్‌బార్ కౌన్సిల్ రాజేందర్‌రెడ్డి, సహోధర్‌రెడ్డి, బార్ కౌన్సిల్ సభ్యులు బీరపాక జయకర్, జాక్ కో.కన్వీనర్ జే.లింగయ్య, సీనియర్ న్యాయవాదులు పీ.బాలకృష్ణారెడ్డి, రఘునాధరెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ జీ.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాధనలో అమరులైన వారికి మౌనముతో నివాళులు అర్పించారు. తెలంగాణ సంస్కృతి సాధన బృందం చైతన్య గీతాలను ఆలపించి అందరిని చైతన్య పరిచారు. తెలంగాణ సాధనకు కృషి చేసిన వారికి తెలంగాణ చరిత్ర పుస్తకాన్ని బహూకరించి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు నాగారం అంజయ్య అధ్యక్షత వహించారు.

# అక్రమ కేసులను ఎత్తివేయాలి

**-మాజీ ఎంపీ బుర నర్సయ్యగౌడ్**

**భువనగిరి, ప్రభాతవార్త :** త్రిబుల్ ఆర్ రోడ్డు భూ నిర్వాసితులకు అండగా నిలిచిన బిజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి, రైతులపై పెట్టిన



అక్రమ కేసులను ఎత్తివేయాలని, జైలు నుండి విడుదల చేయాలని బిజేపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్ డిమాండ్ చేశారు. భువనగిరి సబ్ జైలులో ట్రిపుల్ ఆర్ బాధితులను పరామర్శించేందుకు జైలు వద్దకు వచ్చిన ఎంపీ బూర నర్సయ్యగౌడ్ జైలు అధికారులు లోపలికి అనుమతి ఇవ్వకపోవడంతో జైలు ముందు కూర్చొని నిరసన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా బూర విలేకర్లతో మాట్లాడుతూ .. ముఖ్యమంత్రి కేసిఆర్ మాట్లాడిన త్రపి సారి మాది రైతుల ప్రభుత్వం అని చెప్తూనే రైతులను ఇబ్బంది పెడుతున్నాని, ట్రిబుల్ ఆర్ భూ బాధితులకు అండగా దీక్షలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డిపై అక్రమంగా నాన్ బెయిల్‌బుల్ కేసులు పెట్టించడం వెను ఖచ్చితంగా స్థానిక ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, మంత్రి జగదీశ్వర్‌రెడ్డిల ప్రమేయం ఉంటుందని ఆరోపించారు. త్రిబుల్ ఆర్ పాత అలైన్‌మెంట్ ఉంటే వాళ్ళకు సంబంధించిన భూములు నష్టపోతారని ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి, మంత్రి జగదీశ్వర్‌రెడ్డిలు అలైన్‌మెంట్ మార్చడంతో ముఖ్య పాత్ర ఉందని, భూమిమీదే ఆధారపడిన కుటుంబాలకు ఉన్న భూమి కోల్పోతే వారి ఎలా జీవిస్తారని ప్రశ్నించారు. రైతుల పక్షాన గూడూరు నారాయణరెడ్డి పోరాడుతుంటే ఓర్వలేక నాన్ బెయిలబుల్ కేసులను అక్రమంగా పెట్టడం సరికాదని, తెలంగాణ సాధించుకునే క్రమంలో అనేక ఉద్యమాల్లో పాల్గొన్నప్పుడు కూడా నాన్ బెయిలబుల్ కేసులు నమోదు కాలేదని, రైతుల కోసం పోరాడుతుంటే కేసులు పెట్టించడం ఏంటని ప్రశ్నించారు. గూడూరు నారాయణరెడ్డి, రైతులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తి వేసి బాధిత రైతుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**జైలులో ఉన్న రైతులను కలవనియ్యకపోవడం అన్యాయం**

ట్రిపుల్ ఆర్ రైతులను అక్రమంగా అరెస్టు చేసి సబ్ జైలులో పెట్టిన రైతులను ములాఖత్ ద్వారా కలవడానికి జైలు దగ్గరకు వచ్చిన బూర నర్సయ్యగౌడ్‌ను కలవకుండా చేశారని, సంబంధించిన అధికారులతో మాట్లాడే అవకాశం కూడా లేకుండా ఫోన్ ఆన్సర్ చేయడం లేదని, నర్సయ్యగౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం



ఉన్నంతకాలం సామాన్య ప్రజలకు, రైతులకు న్యాయం జరిగే అవకాశం లేదని అన్నారు. రైతులు, గూడూరు నారాయణరెడ్డిపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయకుంటే త్వరలోనే ఎమ్మెల్యే, మంత్రిల ఇళ్ళను ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమానికి ముందు బిజేపీ నేత పుర నర్సయ్యగౌడ్ ఆ పార్టీ నాయకులతో కలిసి అమరవీరుల స్థూపం వద్ద అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పడమటి జగన్‌మోహన్‌రెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, బిజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క క్రిష్ణ, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు సూరకంటి రంగారెడ్డి, రాష్ట్ర నాయకులు పడాల నివాస్, సూదగాని హరిశంకర్‌గౌడ్, బిజేవైఎం పట్టణ అధ్యక్షుడు రమేష్, ఓబీసీస రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రత్నాపురం శ్రీశైలం, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణగౌడ్, జిల్లా నాయకులు పొట్టోళ్ళ శ్యాంగౌడ్, ఓబీసీస జిల్లా నాయకులు పట్నం కపిల్, ఓబీసీస జిల్లా నాయకులు నందుచారి, నాయకులు జగన్మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, శివ, వళ్లాస్‌రాజు, తదితరులు పాల్గొన్నారు.



## ఎందరో అమరుల త్యాగమే నేటి తెలంగాణ

**-ప్రభుత్వ విఫ్ సునీతామహేందర్‌రెడ్డి**



**ఆత్మకూరు(ఎం), ప్రభాతవార్త :** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అమరులు వాళ్ల ప్రాణాలను పణంగా పెట్టారని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. శక్రవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. భారీ ఎత్తున సమ్మేళనాన్ని నిర్వహిస్తూ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ఆమె మాట్లాడుతూ .. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలు రూపొందించి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని వారు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ప్రస్తుత పరిస్థితుల వరకు సాధించిన అభివృద్ధిని ఆమె వివరించారు. పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో వైద్య, విద్య, గురుకులా సంస్థలను నెలకొల్పారని అన్నారు. యాసంగి సీజన్‌లో వరి ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేస్తామని రైతులు అధైర్యపడవద్దని అన్నారు. గడపగడపకు ఎన్నో పథకాలు అమలు చేసిన గులాబీ జెండాకు వచ్చే ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని అన్నారు. బిజేపీ నాయకులు అబద్ధాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. బిన్యాదిగానికాలువలో గోదావరి జలాలను ప్యాకేజీ 16 నుండి నీరు విడుదల చేయడానికి ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని జూన్ చివరి నాటికి సాగునీరు అందుతుందని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమ ఇంచార్జ్ ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ .. విద్య, వైద్యం, ఉపాధి రంగాలలో ఇంత అభివృద్ధి సాధించామని తెలిపారు. డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకునే అర్హత కాంగ్రెస్, బిజేపీలకు లేవని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ప్రత్యేక తెలంగాణ వ్యతిరేకి అని ఆరోపించారు. విత్తనాలను కల్తీకు పాల్పడ్డ వారిపై పీడీయాక్టును ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, జిల్లా బీఆర్ఎస్ అద్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ మోతె పిచ్చిరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు బీసు చంద్రగౌడ్, నాయకులు, యాదగిరిగుట్ట జడ్పీటీసీ పీ.అనురాధ, మండల బీఆర్ఎస్ నాయకులు బాషబోయిన ఉప్పలయ్య, యాసా ఇంద్రారెడ్డి, యాస కవిత, పంజాల వెంకటేశం, సోలిపురం అరుణ, కోరే భిక్షపతి, మండలంలోని బీఆర్ఎస్ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఇచ్చిన మాట నిలబెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం బిల్లును ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవిస్తూ ఆనాటి యుపిఎ చైర్‌పర్సన్ సోనియాగాంధీ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిందని చెప్పారు. స్వరాష్ట్ర సాధన కోసం 1200 వందల మంది ఆత్మ బలిదానాలతో సోనియాగాంధీ చలించిపోయిందని అమరుల తల్లుల కడుపు కోతను అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిందన్నారు. కేంద్రంలో యుపిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ప్రయత్నిస్తున్న తరుణంలో బిజెపి అడ్డుపడ్డ విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇస్తే టిఆర్ఎస్‌ను కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్న కెసిఆర్ సోనియాగాంధీతో చెప్పిన మాట వాస్తవం కాదా అన్నారు. నీళ్లు, నిధులు, నియమాకాలు అనే నినాదంతో ప్రజలను తప్పుదారి పట్టించి ఉద్యమం చేసిన కెసిఆర్ ప్రత్యేక రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత నియంతలా వ్యవహరిస్తున్నారని అన్నారు. కెసిఆర్‌కు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట అమరేందర్‌రెడ్డి, గుండెపురి ఎంపిటిసి జమ్మిలాల్, సర్పంచ్‌లు ప్రేమ్‌ప్రసాద్, రామోజి, రంజా, మాజీ జడ్పిటిసి కోక్యనాయక్, నాయకులు మల్లయ్య, సుధాకర్, దొంగరి రవి, పేరాల వీరేష్, కన్నెబోయిన మల్లయ్య, సోమనర్సయ్య, నాయిని కృష్ణ, ఎల్గల నాగరాజు, లకావత్ సైదా, కందుకూరి విశ్వేశ్వర్, సుధాకర్, రవి, జితేందర్, నరసింహ, రామ్‌సింగ్, ఎల్లయ్య, నర్సయ్య, వంశీ, రాకేష్, వెంకన్న, ఉపేందర్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్ధి ఉత్సవాలను విజయవంతం చేద్దాం : మంత్రి జగదీశ్వర్‌రెడ్డి

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న దశాబ్ధి ఉత్సవాలను అందరం విజయవంతం చేద్దామని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్లో తుంగతుర్తి నియోజకవర్గం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించాలని చెప్పారు. కాలువల వెంట మానవహారం నిర్వహించాలని కోరారు. గోదావరి జలాలతో తుంగతుర్తి నియోజకవర్గంలోని చెరువులను నింపి రైతుల చివరి భూములకు నీళ్ల అందించిన ఘనత కెసిఆర్‌కే దక్కిందన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా 24 గంటల ఉచిత విద్యుత్, పంట పెట్టుబడికి సంవత్సరానికి ఎకరాకు పది వేల రూపాయలు, రైతు బంధు, రైతు భీమా అందిస్తున్నారని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ గుజరాత్‌లో ముఖ్యమంత్రిగా చేసిన రాష్ట్రంలో కూడా ఉచిత విద్యుత్ లేదని మోటార్లకు మీటర్లు పెడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాల వైపు దేశంలోని అన్ని రాష్ట్రాలు చూస్తున్నాయని కొన్నింటిని ఆయా రాష్ట్రాల్లో అమలు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్, జడ్పి చైర్మన్ గుజ్జ దీపిక యుగంధర్, రజాక్, తిరుమలగిరి మార్కెట్ చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, జడ్పిటిసి దూపటి అంజలి, తొమ్మిది మండలాల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలి

*మేళ్ళచెరువు జూన్ 2 ప్రభాతవార్త*

స్థానిక ఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా తెలంగాణ రాష్ట్రం అన్నివిధాలా అభివృద్ధి చెందాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని, పాడి పంటలు పుష్కలంగా ఉండాలని ప్రార్థిస్తూ స్వయంభుశివపార్వతులకుఏకాదశ మ హ న్యా స పూర్వక రుద్రా భిషేకములు, పంచామృతాభిషేకములు, అనేక ప్రత్యేక అభిషేకములు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులను ఆశీర్వదించి సత్కరించారు. ఈ కార్యక్రమాలలో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, ఉపసర్పంచ్ బుస్సా లక్ష్మీ శ్రీనివాసరావు, కొంకపాక వెంకటేశ్వరశర్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి తోపాటు ప్రజాప్రతినిధులు, ఆలయ ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*హుజూర్‌నగర్ జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలోని ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వేబోర్డు మెంబర్ ఎరగానినాగన్నగౌడ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో కా ంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని తెలిసి కూడా తెలంగాణ అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తూ ప్రత్యేక తెలంగాణను ఏర్పాటు చేసిన సోనియాగాంధీని రాష్ట్ర ప్రజలు తెలంగాణ తల్లిగా కొని యా డుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రతినిధి దొంగరి వెంకటేశ్వర్లు, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్, సీనియర్ నాయకులుబాచిమంచి గిరిబాబు, కౌన్సిలర్ కోతి సంపత్‌రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి జక్కుల మల్లయ్య, పాల్గొన్నారు.



# ఎగిరిన జాతీయ జెండా

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



మండలంలోని వివిధ కార్యాలయాల ముందు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపాల్టీ కార్యాలయంలో చైర్మెన్ పోతరాజు రజిని రాజశేఖర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రమణరెడ్డి, ఎంపిడిఓ కార్యాయంలో ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత, మార్కెట్ కార్యాలయంలో చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, పిఏసిఎస్ కార్యాయంలో చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేశారు.

# అమరులను మరిచిన ప్రభుత్వం

*తిరుమలగిరి 02 ప్రభాతవార్త*



తొలి దశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అమరులైన 369 మందిని మలిదశ ఉద్యమంలో అమరులైన 140 మంది అమరులను ప్రభుత్వం మరిచి వారికి గుర్తింపు ఇవ్వడం లేదని సామాజిక తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ కొత్తగట్టు మల్లయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల కుటుంబాల్లోని ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం కల్పించి 25 లక్షల ఎక్స్‌గ్రేసియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంప్రభు, తిరుపతి, పత్తేపురం యాదగిరి పాల్గొన్నారు. అలాగే బిఎస్పీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు.

# తెలంగాణ ఉద్యమకారులను ఘన సన్మానం

*నేరేడుచర్లటౌన్ జూన్ 2 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్ అధ్యక్షతన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు కట్ట వెంకటరెడ్డి, చిట్యాల శ్రీను, ధూళిపాళ ధనుంజయనాయుడు, లక్కుమళ్ల రవీందర్, అయిత శ్రీను, నందిపాటి హిందుజ, గోపగాని మారయ్యగౌడ్, ఇంజమూరి రాజేష్ తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్మన్ చల్లా శ్రీలతారెడ్డి, రైతుసమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన వీరయ్య, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, వేమూరి నాగవేణి నారాయణ, మార్కెట్ కార్యదర్శి సన్ని, మా ర్కెట్ వైస్ చైర్మన్ సోమగాని మురళి, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు ఆకారపు వెంకటేశ్వర్లు, ఆకుల జగతయ్య, రాజేష్, సుందరయ్య, బుడిగ నాగరాజు, గంట సైదులు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

జాజిరెడ్డిగూడెం 02 ప్రభాతవార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాజిరెడ్డిగూడెంలో తెలంగాణ ఏర్పాటుకు కృషి చేసిన సోనియాగాంధీకి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. అనంతరం జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మండల అధ్యక్షులు మోరపాక సత్యం, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, మండల ఉపాధ్యక్షులు దాసరి సోమయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శిగ నసీర్‌గౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు నర్సింగ కృష్ణమూర్తి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నోముల నరేష్, మండల కమిటీ సభ్యులు ఎల్లంల కొమిరెల్లి, జెర్రిపోతుల సోమయ్య, గుడిపల్లి సోమిరెడ్డి, బింగి కృష్ణమూర్తి, వార్డు సభ్యులు కమటం రాజు, మేకల సత్యనారాయణ, దాసరి రవిందర్, ఆకారపు శ్రీనివాస్, బింగి



లింగమల్లు, నర్సింగ వెంకటేశ్వర్లు, కుంభం సత్తయ్య, పులిచెర్ల శ్రీరాములు, నర్సింగ లింగయ్య, కోటమర్తి వెంకన్న, వల్లాల కోటి, మాదగాని రమేష్, చేనగాని సోమయ్య, పోలేబోయిన యాదయ్య, కుంభం వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు కృష్ణ, నిరంజన్, రాంప్రసాద్, శోభన్, మల్లేష్, శేఖర్, అనిల్, మధు, రవి, మహేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం

చిట్యాల రూరల్, జూన్ 2 ప్రభాతవార్త



విద్యార్థులకు సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించడానికి శిక్షణ శిబిరాలు ఎంతగానో దోహదపడతాయని సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద కాపర్తి గ్రామంలో జిల్లా యువజన క్రీడాధికారి మహబూబ్, జిల్లా కార్యదర్శి ఇమామ్ కరీంల సహకారంతో గత నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి ఉచిత హాకీ శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. హాకీ శిక్షకుడు ఒర్సు విజయ్‌ను గ్రామస్తులు అభినందించారు. ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, విద్యా కమిటీ చైర్మన్ ఏర్పుల సైదులు, వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, పంచాయితీ కార్యదర్శి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రతిష్టల వార్షికోత్సవముల ఉత్సవం

మేళ్ళచెరువు జూన్ 2 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో ఏరువాక గణపతి శ్రీవిఘ్నేశ్వరస్వామిఆలయంలో, రామమందిరంలో, శ్రీసంతాన సోమేశ్వరస్వామి ఆలయంలో, శ్రీవీరభద్రస్వామి ఆలయంలో, మదేలయ్యస్వామి ఆలయంలో విగ్రహములు, ధ్వజ స్తంభములు ప్రతిష్ఠించి సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా శనివారం తొలి వార్షికోత్సవ కార్యక్రమాల ను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని, భక్తులంతా పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించి స్వామివారి అమ్మవారి అనుగ్రహం పొందాలని సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి, కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ కోరారు. పవిత్ర కార్యక్రమాలకు భక్తులంతా సహకరించి విజయవంతం చేయాలన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

జాజిరెడ్డిగూడెం 02 ప్రభాతవార్త

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ప్రభుత్వ కార్యాలయాల్లో, అన్ని గ్రామాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ జెండా ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ యాదగిరిరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అంజిరెడ్డి, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, అర్వపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ బైరబోయిన సునిత రామలింగయ్య, ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, ప్రభుత్వ కార్యాలయాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, రైతు కోఆర్డినేటర్ పంది ఎర్ర నర్సయ్య, సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ రాజు, ఎపిఓ, ఏపిఎం, ఆయా గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.జాజిరెడ్డిగూడెంలో : జాజిరెడ్డిగూడెంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కుంభం



ఉపారాణి నాగరాజు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

నేరేడుచర్లటౌన్ జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను శుక్రవారం నేరేడుచర్లలో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయజెండాను ఎగురవేశారు. నేరేడుచర్ల పట్టణ, మండల బిఆర్ఎస్ కార్యాలయాలలో పట్టణ అధ్యక్షురాలు చల్లా శ్రీలతారెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మండల రెవిన్యూ కార్యాలయంలో తహసిల్దార్ వి.సరిత, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి లక్కుమళ్ల జ్యోతిభిక్షం, మార్కెట్ కమిటీలో నాగండ్ల శ్రీధర్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ జయబాబు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ నవీన్‌కుమార్, ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏఈ పందిరి శ్రీనివాస్, సహకార సంఘంలో అధ్యక్షుడు దొండపాటిఅప్పిరెడ్డి, గ్రంథాలయంలో చైర్మన్ గుర్రం మార్కండేయలతోపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయితీలలో, విద్యాలయాలలో జాతీయజెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాలలో జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, రైతు సమన్వయ సమితిమండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి,



ఎంపిడిఓ శంకరయ్య, ఎంపిఓ విజయకుమారి, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ మేనేజర్ అశోక్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కొణతం సత్యనారాయణరెడ్డి, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ల కళావతి, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు, సహకారసంఘ డైరెక్టర్లు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సోనియా చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్లటౌన్ జూన్ 2 ప్రభాతవార్త



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన ఏఐసిసి మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ చిత్రపటానికి శుక్రవారం స్థానిక ప్రధానకూడలి వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొణతం చినవెంకటరెడ్డి మాట్లాడుతూ 4 కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రజలకు నీళ్లు, నిధులు, నియామకాలు అన్నిసవ్యంగా అందుతాయని తెలంగాణ రాష్ట్రంను ప్రకటిస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం వాటిని విస్మరించిందని విమర్శించారు. దళితులకు మూడు ఎకరాలు పంపిణీ చేసినందుకా.. ఇంటికో ఉద్యోగం ఇచ్చినందుకా, ఇంటింటికి భగీరథ నీళ్లు ఇచ్చినందుకా, రైతులకు రూ.1లక్ష రుణం మాఫీ చేసినందుకా, మహిళల రుణాలకు వడ్డీలు మాఫీ చేసినందుకా దేని కోసం సంబరాలు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బచ్చలకూరి ప్రకాశ్, రణపంగ నాగయ్య, సహకార సంఘం డైరెక్టర్లు సురేష్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాచకొండ అజయ్, ఉపేందర్, ఇనపాల పిచ్చిరెడ్డి, పాండునాయక్, కందుకూరి అనంతరెడ్డి, మచ్చ శ్రీను, జంగిలి వెంకటేశ్వర్లు, గజ్జల కోటేశ్వరరావు, కొప్పుల శ్రీను, సైదుల్, రంగారెడ్డి, రవీందర్‌రెడ్డి, సోమయ్య, చందమళ్ల శ్రీరాములు, సుఖేందర్‌గౌడ్, వీరబాబు, మచ్చ వెంకన్న, మట్టయ్య, ఈదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

వేములపల్లి, జూన్ 2 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శుక్రవారం స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియాగాంధీ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 1400మంది అమరుల ఆత్మబలిదానానికి చలించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే బతుకులు బాగుపడతాయని నమ్మితే కెసిఆర్ 9ఏళ్ల పాలనలో దళిత ముఖ్యమంత్రి పదవి మూడెకరాల భూమి లేదు, ఇంటికో ఉద్యోగం రాలేదన్నారు. నిరుద్యోగ భృతి ఊసేలేదని ఉచిత ఎరువుల జాడేలేదన్నారు. రైతు రుణమాఫీ పూర్తిగా మాఫీకాలేదని రైతులకు పంట నష్టపరిహారం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు రాలేదన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి, ఎస్‌సి సెల్ మండల అధ్యక్షుడు పుట్టల వెంకన్న, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు షేక్ హాజీ, నాయకులు పుట్టల గురవయ్య, లక్ష్మారెడ్డి, బొంగర్ల వినోద్, పాల్వాయి నాగేష్, పెదవంటి, అజ్మత్ భాబా పాల్గొన్నారు

## పదవీ విరమణ పొందిన సాలయ్య దంపతులకు సన్మానం

చిట్యాల రూరల్, జూన్ 2 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ హయత్‌నగర్ – 2 డిపోలో 26 ఏళ్లుగా ఆర్టీసి బస్ డ్రైవర్‌గా విధులు నిర్వహించిన చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన గరిషె సాలయ్య ఇటీవల పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా గ్రామ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సాలయ్య – అండాలు దంపతులను ఆ సంఘం కార్యాలయంలో పూలమాల వేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు గరిషె అంజయ్య, ప్రధాన కార్యదర్శి గోపగోని కృష్ణ, ఉపాధ్యక్షుడు రెడపాక యాదయ్య, సహాయ కార్యదర్శి పోతబత్తుల వెంకన్న, సభ్యులు వెల్లంకి జగదీశ్వరాచారి, చెరుకు లింగస్వామి పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

*తుంగతుర్తి 02 (ప్రభాతవార్త)*

మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి శాలిని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. అదేవిధంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి గుండగాని కవిత రాములుగౌడ్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంప్రసాద్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ జగ్గునాయక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డానియల్, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ బోయిని లింగయ్య, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ బాలాజీనాయక్, ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్ మమత, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం నర్సయ్య, బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో గ్రంథాలయ చైర్మన్ గోపగాని రమేష్‌గౌడ్, ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, కాంగ్రెస్ పార్టీ



ఆధ్వర్యంలో గుడిపాటి నర్సయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# ప్రజల ఆకాంక్షను నెరవేర్చని ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కు లేదు

*తుంగతుర్తి 02 (ప్రభాతవార్త)*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్ల అయిన సందర్భంగా ప్రజా ఆకాంక్షలు నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం కామ్రేడ్ దుబ్బాక సంజీవరెడ్డి విజ్ఞాన కేంద్రం ముందు దీక్షా దివాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు వేర్పుల లక్ష్మయ్య, గొడ్డలి నర్సయ్య మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కెసిఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఆ హక్కు లేదని అన్నారు. గడిచిన 10 సంవత్సరాల కాలంలో కెసిఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని, ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని అన్నారు. కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కెసిఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా కెసిఆర్ మోసం చేశాడని అన్నారు. రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని అర్హులైనటువంటి వారందరికి రేషన్ కార్డు ఇవ్వడంలో విఫలమయ్యాడని నిరుద్యోగులందరికి జీవన భృతి అందించడంలో విఫలమయ్యాడని అన్నారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరు ఇస్తానని హామీ ఇచ్చి నేటికి అమలు చేయలేదని హామీల ప్రభుత్వంగా మారిందని నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ఉద్యమం కొనసాగించిందని రాష్ట్ర సాధన ఉద్యమంలో సబ్బండ వర్గాలు




పాల్గొన్నాయని తెలంగాణ వచ్చిన తర్వాత కష్టాలు, కన్నీళ్లు ప్రజలకు మిగిలాయని అందినంత తెలంగాణ సంపద దోచుకున్నారని అన్నారు. బంగారు తెలంగాణ ఏమో కాని కెసిఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిందని అన్నారు. కెసిఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రోశయ్య, సుధాకర్, యాదగిరి, నర్సయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

*తిరుమలగిరి /శాలిగౌరారం 02 (ప్రభాతవార్త)*



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు జాతీయ జెండాలు ఆవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి గంట లక్ష్మమ్మ రాములు, ప్రాథమిక వ్యవసాయ సహకార కార్యాలయంలో చైర్మన్ తాళ్లూరి మురళి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ మామిడి తేజస్విని, తహసీల్దార్ కార్యాలయంలో ఎంఆర్ఓ శ్రీనివాస్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డా.వెంకన్న, వ్యవసాయ కార్యాలయంలో ఏఓ సౌమ్యశ్రీ, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సతీష్, పశువైద్య కార్యాలయంలో డా.శరణ్య జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు పూర్తి చేసుకోని పదవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం చాలా గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఎల్గ రజితా, ఎంపిటిసి జోగు సైదమ్మ శ్రీనివాస్, ఎంపిడిఓ రేఖల లక్ష్మయ్య, ఆర్ఐ నవీన్, ఏపిఓ జంగమ్మ, ఏపిఎం జానకి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

*చిట్యాల రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త)*



మండలంలోని పెద్దకాపర్తి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శిరస్సు ఎల్లయ్య అనారోగ్యంతో మృతి చెందగా గురువారం చిట్యాల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు కాటం వెంకటేశం గ్రామంలోని ఎల్లయ్య నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆయన వెంట బిఆర్ఎస్ నాయకులు నూతి వెంకటేశం, తెల్సూరి సైదులు, ఎస్ఎంపి వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, గంట్ల పుల్లారెడ్డి, ఏర్పుల సైదులు, తోటకూరి బాలమల్లు, కాటం గణేష్, గుండెబోయిన నరసింహ, మహేష్, ఈరటి యాదయ్య, గోపాలస్వామి, శిరసు రామచంద్రం, దొడ్డి వెంకన్న, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

*నేరేడుచర్లటౌన్ జూన్ 2 (ప్రభాతవార్త)*

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని నేరేడుచర్లలోని బిజెపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొణతం లచ్చిరెడ్డి జాతీయజెండాను ఎగుర వేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్‌నాయుడు, మెట్టె శ్రీనివాసరెడ్డి తదితర ఉద్యమకారులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, పార్దసబోయిన విజయ్‌కుమార్, పట్టణ, మండల ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, పల్లెపంగ వీరబాబు, ప్రధాన కార్యదర్శి కొణతం నాగిరెడ్డి, కార్యదర్శి రాజేష్‌రెడ్డి, మోర్చా ల్ అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి, సోమగాని నవీన్, కాల్వ సైదులు, బాలునాయక్, చందా కిషన్, కొప్పుల రాంరెడ్డి, దేవిరెడ్డి నాగిరెడ్డి, ఎడవెల్లి సైదిరెడ్డి, కిరణ్, కాంపెల్లి నారాయణరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, జొన్నలగడ్డ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మేళ్ళచెరువులో రాష్ట్ర అవతరణ ఉత్సవాలు వైభవంగా ప్రారంభం

*మేళ్ళచెరువు జూన్ 2 (ప్రభాతవార్త)*



మేళ్ళచెరువు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం రాష్ట్ర అవతరణ ఉత్సవ కార్యక్రమాలను అత్యంత వైభవంగా ప్రారంభించారు. అన్ని కార్యాలయాలను అద్భుతంగా అలంకరించారు. మండలపరిషత్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎంపిపి కొట్టె పద్మసైదేశ్వరరావు ఆవిష్కరించారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కొల్లుదామోదర్‌రావు, మండల వ్యవసాయ కార్యాలయంలో పెద్ది శ్రీనివాస్‌గౌడ్, పోలీస్‌స్టేషన్‌లో సురేష్‌యాదవ్, మండల విద్యా కార్యాలయంలో భూక్య సైదానాయక్, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలోడాక్టర్ వేణుగోపాల్, సహకార సంఘంలో శంభిరెడ్డి, గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ పందిళ్లపల్లి శంకరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వెంకట్రామాపురంలో సర్పంచ్ బేత కల్పన వీరనాగిరెడ్డి, ఎర్రగట్టు తండాలో భూక్య పద్మసైదానాయక్, వేపలమాదారంలో సోమనబోయిన సునిత బాలరాజు, వెల్లటూరులో కందుకూరిగురవయ్య, కందిబండలో సంద్రపంగు అబ్రహాం, నల్లబండగూడెంలో గొట్టెముక్కుల సుమలత వీరబాబు, రేవూరులో తుమ్మల అన్నపూర్ణ నారాయణ, రామాపురంలో మైలా మల్లికార్జున్‌రావు, హేమ్లాతండాలో భూక్య భిక్షం నాయక్, కప్పలకుంటతండాలో దారావత్ లక్ష్మిమంజానాయక్, మంగలికుంటతండాలో భూక్య రవినాయక్, రామాంజనేయతండాలో బాదావత్ పోరి పింటునాయక్, యతిరాజపురంతండాలో బాణోతు లక్ష్మిగోర్యానాయక్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడివో మహ్మద్ ఇసాక్‌హుస్సేన్, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మగోవిందరెడ్డి, గాయం గోపిరెడ్డి, షేక్ ఇమ్రాన్, అధికారులు వీరయ్య, శ్రీనివాస్, శైలజ, ఇర్ల నారాయణరెడ్డి, ఆకాశపువవన్‌కుమార్, లావుడ్య రవీంద్రనాయక్, పందిళ్లపల్లి గురవారెడ్డి, నేర్సకంటి పద్మ, షేక్ రషీద్, షేక్ నాగుల్‌మీరా,కాంపాటి వెంకటేశ్వర్లు, కామిశెట్టి రాజేంద్రబాబు, కొత్త ఉపేందర్, బండి రామకృష్ణ, చక్కెర రాజశేఖర్‌రెడ్డితోపాటుఅన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, అన్నిపార్టీల నాయకులు, గ్రామపెద్దలు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

# కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు

*చిట్యాల, జూన్ 2 (ప్రభాతవార్త)*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ శీలా సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దౌలతాబాద్ వాసుదేశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, పోకల అచ్చాలు, సాయిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వరకాంతం నర్సిరెడ్డి, జిట్టా శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు

**సూర్యాపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త**

పట్టణంలో శుక్రవారం తెల ంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశానుసారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు ప్రారంభమైన సందర్భంగా ప్రజలందరూ అధికారులు, ప్రజాప్రతినిధులతో మమేకమై రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రామాంజులరెడ్డి, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పట్టణ పుర ప్రముఖులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**సూర్యాపేట టౌన్, జూన్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పార్టీ కార్యాలయంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో జైలుకు వెళ్లిన చల్లమల్ల నర్సింహ, కట్ల సైదులు, తోట లక్ష్మీనారాయణ, సుభాష్‌లను ఆయన ప్రత్యేకంగా సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినందుకు ప్రజలంతా సంతోషంగా ఉన్నా గత తొమ్మిదేళ్లగా కల్వకుంట్ల కుటుంబంలో బంధీ అయినందుకు భాధపడుతున్నారన్నారు. తెలంగాణకు ఏమి చేశారని ముఖ్యమంత్రి కెసిఆర్ దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి కెసిఆర్‌పై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను దారి మళ్లించి మరోసారి తెలంగాణవాదాన్ని అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావడానికి ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు. ప్రజలెవరూ కెసిఆర్ మాటలను, చేతలను మరోసారి నమ్మి మోసపోవడానికి సిద్ధంగా లేరన్నారు. కెసిఆర్ టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినప్పుడే తెలంగాణ అనే పదాన్ని ఉపయోగించే నైతిక హక్కును కోల్పోయారన్నారు. తెలంగాణ ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ కాలయాపన చేస్తూ 1200 మంది ప్రాణాలను బలి తీసుకుందన్నారు. బిజెపి మొదటి నుండి తెలంగాణకు అనుకూలంగానే ఉందని, తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో బిజెపి మద్దతు తెలిపినందునే బిల్లు పాసై తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ అవసరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ ఇచ్చిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం వచ్చిన తెలంగాణలో కల్వకుంట్ల కుటుంబానికి తప్ప రాష్ట్ర ప్రజలకు మంచి జరగలేదన్నారు. డివైడర్లకు, అండర్‌పాస్ బ్రిడ్జిలకు లైట్లు పెట్టినంత మాత్రాన ప్రజల జీవితాల్లోకి వెలుగులు రావన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని కల్వకుంట్ల కుటుంబం నుండి విముక్తి కల్పించడానికి బిజెపి పోరాడుతుందన్నారు. తెలంగాణ ఉద్యమ ఆశయాలు నెరవేరాలంటే కేంద్రంలో, అధికారంలో ఉన్న బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు.

# సోనియా గాంధీ చిత్రపటానికి పాలభిషేకం చేసిన మోత్కూరు టౌన్ కాంగ్రెస్ నాయకులు

**మోత్కూరు ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతమ్ ఆదేశానుసారంగా శుక్రవారం మోత్కూర్ కేంద్రంలో టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధి చిత్రపటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింద. ఈ సందర్భంగా టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, మాజీ ఎంపీటీసీ ముద్దం జయశ్రీ, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కారుపోతుల వెంకన్న గౌడ్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, జినుకల కనకయ్య, బద్దం నాగార్జున రెడ్డి, ఎండి. మహమ్మద్ అలీ, పురుగుల యాదగిరి, దేవరపల్లి రంగారెడ్డి, ఉయ్యాల



అంజయ్య, మోత్కూరు సురేష్‌చారి, అన్నెపు నరసింహ, గుండా రాములు, బద్దం స్వామిరెడ్డి, గద్దం లక్ష్మయ్య, లింగాల నర్సి రెడ్డి, జంగ నాగయ్య, కందుకూరి మురళి, గద్దం సోమ నరసయ్య, గోలుసుల యాదగిరి, మెంట నరసింహ, కారుపోతుల యకయ్య, బంధారపు పవన్, బందెల రవి, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 2:**

అనుముల మండలంలో, హాలియా మున్సిపాలిటీలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గ ఎమ్మెల్యే నోముల భగత్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను అవిష్కరించి, బీఆర్ఎస్ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళులర్పించి, అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 9 సంవత్సరాలు పూర్తయి పదవ సంవత్సరంలో అడుగుపెడుతున్న సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి అవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. అదే విధంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మంగా, మున్సిపాలిటీ కార్యాలంలో మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, గ్రంధాలయంలో ఎంపీపీ పేర్ల సుమతిపురుషోత్తం, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మి, పోలీస్ స్టేషన్‌లో సీఐ గాంధీనాయక్, ఎస్.ఐ. క్రాంతికుమార్, వ్యవసాయ



మార్కెట్‌లో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, అయా గ్రామాల్లో సర్పంచ్‌లు జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, మలిగిరెడ్డి లింగారెడ్డి, నల్లగొండ సుధాకర్, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, మార్కెట్ డైరెక్టర్లు , మున్సిపాలిటీ కౌన్సిలర్లు, వార్డు మెంబర్లు, వివిద శాఖల అధికారులు, మున్సిపాలిటీ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అవిర్భావ దినోత్సవం

**హాలియా, ప్రభాతవార్త. జూన్ 2:**

తెలంగాణ అవిర్భావ దినోత్సవం సందర్భంగా అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకటరెడ్డి శుక్రవారం హాలియా ప్రధాన సెంటర్‌లో జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కాకునూరి నారాయణగౌడ్, సీనియర్ నాయకులు యడవల్లి నరేందర్‌రెడ్డి, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి శ్రీనివాస్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, గౌని రాజారమేష్‌యాదవ్, కుందూరు శ్రీనివాస్‌రెడ్డి, పిల్లి అంజనేయులు, తక్కెళ్లపల్లి సైదులు, జటావత్ పాండునాయక్, నెర్మటి వెంకటరెడ్డి, జూపల్లి శ్రీనివాస్, పాంపాటి శ్రీనివాస్, వర్కాల శ్రీనివాస్‌రెడ్డి, మల్లారెడ్డి, నామని సుధాకర్, సాజిద్, గద్దం రమణయ్య, చందునాయక్, యడవల్లి రంజిత్, సంగారపు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి నవభారత యూత్ సాయం

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో రాంగళ్ళ చంద్రయ్య మృతి చెందగా శుక్రవారం కుటుంబానికి నవభారత్ యూత్ అసోసియేషన్ తరపున రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, కుల పెద్దలు పాల్గొన్నారు.

## సోమారం గ్రామంలో శ్రీ శీతలాంబ నాభిశీల మహోత్సవం

**రాజాపేట ప్రభాతవార్త:**



మండలంలోని సోమారం గ్రామంలో శుక్రవారం అంగరంగ వైభవంగా గత రెండు రోజుల నుండి హోమ పూజలతో నిర్వహించిన అంనతరం శుక్రవారం శీతలాంబ అమ్మవారి పూజల అనంరతం ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించారు. గ్రామసర్పంచ్ పెరమండ్ల కిషన్, ఉపసర్పంచ్ బొమ్మకంటి జంపయ్య, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అమరులకు ఘన నివాళులు

**రాజాపేట ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం అమరులకు నినాదాలు చేశారు. కేసీఆర్‌ను తెలంగాణ జాతిపితగా అభివర్ణించారు. బంగారు తెలంగాణ కోసం ప్రతి ఒక్కరూ కలిసి రావాలని కోరారు. రాజాపేట మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, పట్టణ శాఖ అధ్యక్షులు బెడిద వీరేశంల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ చింతలపూరి వెంకటరామ్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, వైస్ చైర్మన్ కాళ్ల ఉపేందర్, రేగు సిద్ధులు, మాజీ సర్పంచ్ బొంగోని ఉప్పలయ్య, మాజీ ఉపసర్పంచ్ కూతురు లింగం, నరసాపురం సర్పంచ్ నాగిర్తి గోపి, యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన నిందితులపై కేసు నమోదు

**కోదాడ రూరల్, జూన్ 2 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో గురువారం రాత్రి జరిగిన వివాహ వేడుక ఊరేగింపు సందర్భంగా జరిగిన ఘర్షణలో అదే గ్రామానికి చెందిన మైస్ బాలుడు, అతడి తండ్రిపై కోదాడకు చెందిన కుడుముల వరుణ్, అతని సోదరుడు బ్లేడ్‌తో దాడి చేయడంతో గొంతు, ముఖంపై గాయాలయ్యాయన్నారు. ఈ విషయంలో బాలుడి తండ్రి దాసరి మురళి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సిఐ ఆంజనేయులు తెలిపారు.

# తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయం

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించడం ఖాయమని పోచంపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ భారతలవకుమార్ అన్నారు. పోచంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారత లవకుమార్ ఆధ్వర్యంలో ప్రధాన చౌరస్తాలో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పోచంపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత లవకుమార్ మాట్లాడుతూ .. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌గా ఉన్నప్పుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ మనుగడ ఉండదని తెలిసి కూడా తెలంగాణ నిరుద్యోగులు, విద్యార్థులు ఎంతోమంది ప్రాణత్యాగాలు చేసుకుంటున్న సమయంలో ఎవ్వరూ ప్రాణాలను తీసుకోవద్దని తెలంగాణ ఇచ్చిన తల్లి మన సోనియమ్మ అని కొనియాడారు. అలాంటి తల్లి రుణం తీసుకునే సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ సారి తెలంగాణలో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి తల్లి సోనియమ్మకు బహుమతిగా ఇవ్వాలని అన్నారు. ఎంతోమంది పోరాడి ప్రాణత్యాగాలు చేసి రాష్ట్రాన్ని సాధించుకుంటే కేవలం కల్వకుంట్ల కుటుంబ పాలనలో బంది అయింది రాష్ట్రం అని, నీళ్ళు, నిధులు నియామకాలు కేవలం కేసీఆర్ కుటుంబానికి మాత్రమే వచ్చాయని, నిరుద్యోగులు, నిరుద్యోగులుగానే మిగిలారని అన్నారు. ప్రస్తుత తెలంగాణ ప్రజలు కేసీఆర్ చెప్పే మాటలు నమ్మే స్థితిలో లేరని, రేపు జరగబోయే



ఎన్నికల్లో నూటికి నూరు శాతం అటు దేశంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాక మల్లేశంయాదవ్, పట్టణ కోర్ కమిటీ అధ్యక్షులు భారత లవకుమార్, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన జిల్లా కో.ఆర్డినేటర్ గునిగంటి రమేష్‌గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామమోహన్‌రెడ్డి, కౌన్సిలర్ మోటె రజితరాజు, కార్మిక సంఘం అధ్యక్షురాలు మెరుగు శశికళ, నాయకులు నడక గౌరీశంకర్, తోట శ్రీనివాస్, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, రావుల అనిల్, రుద్రప్రకాష్, సంజీవ, రావుల అనిల్, కుక్క బల్‌నర్సింహా, జయసూర్య, ఏజాస్, పాల్గొన్నారు.

## సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం

చిట్యాల, జూన్ 2 ప్రభాతవార్త



నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేరుస్తూ తెలంగాణను ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాలాభిషేకం చేశారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్యయాదవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పోకల దేవదాసు, ఇబ్రహీం, రెముడాల మధు, జంపాల వెంకన్న, చెరుకుపల్లి శ్రీశైలం, ముప్పా ముత్తిరెడ్డి, గాలి యాదగిరి, బోడ స్వామి, పోకల యేసురత్నం, ఏర్పుల స్వామి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 5లోపు దరఖాస్తు చేసుకోవాలి

గుండాల, ప్రభాతవార్త :

మండలంలోని మరిపడగ గ్రామాల్లో సర్వే నెంబర్ 62,63,64ల నందు గతంలో వీకర్ సెక్షన్ ప్రజల కోసం ఇండ్ల స్థలాలు పొందడానికి అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తహసీల్దార్ జ్యోతి తెలిపారు. సేకరించిన భూమిలో ప్లాట్స్ చేసి పంపిణీ చేయవలసి ఉన్నందున, అర్హులైన వారి నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని, ఈ నెల 5 వరకు స్వీకరించబడం జరుగుతుందనన్నారు. అర్హులైన వారు తహసీల్దార్ కార్యాలయం గుండాలలో జూన్ 5 సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆమె కోరారు.

## రాజాపేటలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం రాజాపేట మండలంలో ఘనంగా జరిగాయి. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాలయాలు, ఇతర సంస్థల ముందు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ఎంపీడీఓ కార్యాలయంపైన జెండా ఎగురవేసి మాట్లాడారు. మహాత్మగాంధీ చిత్రపటానికి, భారత మాత చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై వ్యక్తి బలవన్మరణం

భూదాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :



భూదాన్‌పోచంపల్లి మండలంలోని ముక్తాపూర్ గ్రామానికి చెందిన బద్దం రాజు అనే వ్యక్తి మద్యానికి బానిసై పొలంలో వేపచెట్టుకు ఉరి వేసుకుని మరణించిన సంఘటన శుక్రవారం వెలుగుచూసింది. ఈ మేరకు మృతుడి భార్య బద్దం తులసి తెలిపిన వివరాల మేరకు గురువారం రాత్రి తన భర్త మద్యం సేవించి తనతో, తన మామతో గొడవ పెట్టుకుని ఇంట్లో నుండి వెళ్ళిపోతానని వెళ్ళాడని, ఎంత చూసినా తిరిగి రాలేదని, ఎంత వెతికినా జాడ తెలియలేదని, ఇంతలో చుట్టూ పక్కల వాళ్ళవిన దేవీబాలయ్య, తన వ్యవసాయ పొలంలో కరెంటు మోటార్ పెట్టుటకు పోయి చూడగా అక్కడ వేపచెట్టుకు తన చొక్కాతో ఉరివేసుకుని కనిపించాడని, దీంతో మాకు సమాచారం అందించారని అన్నారు. కేవలం మా భర్త మద్యానికి బానిసై కుటుంబం కూడా గడవని స్థితిలో ఉండడంతో జీవితంపై విరక్తి చెంది సంసారం గడవక ఆర్థిక ఇబ్బందులకు గురై బలవన్మరణానికి పాల్పడ్డాడని మృతుని భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోపేర్కొంది. ఈ మేరకు పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తెలంగాణ ఆవిర్భవ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గుట్టలో ప్రత్యేక పూజలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదాద్రిభువనగిరి జిల్లా యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి జరుగు ఉత్సవాల వివరాలను వెల్లడించారు. ఈ నెల 3వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు దీపోత్సవం, ఈ నెల 6వ తేదీన ప్లాస్టిక్ నిర్మూలనకు ప్రచార కార్యక్రమం, ఈ నెల 7వ తేదీన దాతలతో సమన్వయ కార్యక్రమం, ఈ నెల 9వ తేదీన దేవస్థాన భూములకు బోర్డుల ఏర్పాటు, ఈ నెల 10వ తేదీన సామూహిక అక్షరాభ్యాసం, ఈ నెల 13వ తేదీన విష్ణు సహస్రనామ పారాయణం, ఈ నెల 14వ తేదీన గోపూజ, శ్రమదానం, హరితహారం, నిర్వహణ, ఈ నెల 16వ తేదీన చండీహోమం, లలితా సహస్రనామా పారాయణం, ఈ నెల 17వ తేదీన గిరిప్రదక్షణ, నగర సంకీర్తన, ఈ నెల 18వ తేదీన మెడికల్ క్యాంపు నిర్వహణ, ఈ నెల 21వ తేదీన కవి సమ్మేళనం, ఈ నెల 22వ తేదీన శ్రీసుదర్శన నారసింహ హోమం, అమరవీరుల కుటుంబాలకు సత్కారము నిర్వహించబడునని వెల్లడించారు.

## ప్రొఫెసర్ జయశంకర్‌కు నివాళులు అర్పించిన మహేందర్‌రెడ్డి

రాజాపేట ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం పురస్కరించుకొని మండల కేంద్రమైన రాజాపేటలో శుక్రవారం ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటంకు ప్రధానోపాధ్యాయులు బూరుగు మహేందర్‌రెడ్డి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. అంతకుముందు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామపెద్దలు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

మోత్కూరు ప్రభాతవార్త:



బిఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ జాతీయ జెండా ఎగురవేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సావిత్రి మెగారెడ్డి, వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, పిఏసిఎస్ చైర్మన్ కంచర్ల అశోక్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొనతం యాకూబ్‌రెడ్డి, జడ్పిటిసి శారద, సంతోష్‌రెడ్డి, కొండా సోమలు, కౌన్సిలర్ పురుగుల వెంకన్న, డాక్టర్ లక్ష్మీనరసింహారెడ్డి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెల్‌క్షుడు దాసరి తిరుమలేష్, నాయకులు మరి అనిల్, భయని పిచ్చయ్య, ఆనందం బోడ శ్రీను, పాశం విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన కూరెళ్ళ ఐలయ్య


మోత్కూరు ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మోత్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో కూరెళ్ళ ఐలయ్య చేరారు. ఐలయ్య మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవాలని ఆవిర్భావ దినోత్సవం రోజే పార్టీలో చేరుతున్నానని చెప్పారు. ఆయనకు మండల కాంగ్రెస్ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చెయ్యడం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజుగౌడ్, ఎంపీపీ చీరశ్రీశైలం, టౌన్ అధ్యక్షులు బంధరపు భిక్షపతి, గౌడ్, సీనియర్ నాయకులు, టౌన్ నాయకులు, టౌన్ కమిటీ పాల్గొన్నారు.

# గుండ్రాంపల్లిలో కొనసాగుతున్న గ్రామ దేవతల ఉత్సవాలు

చిట్యాల రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త)

ఆదిపరాశక్తి శ్రీ లక్ష్మీదేవమ్మ - మారెమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం, బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఐదేళ్లకొకసారి జరుపుకునే ఉత్సవాలను ఐదు రోజుల పాటు నిర్వహించనున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా రెండవ రోజైన శుక్రవారం ఆలయంలో ప్రధాన అర్చకులు రాగిచేడు జయంతికుమార్ ఆధ్వర్యంలో అర్చకుల బృందం వావిలాల ప్రభాకరశర్మ, దుర్గాప్రసాద్, వావిలాల రవికుమార్‌శర్మలు మండప పూజలు, హోమములు, గర్త సంస్కారము, అమ్మవార్లకు, బొడ్రాయి, పోతురాజు విగ్రహాలకు పంచామృత, శుద్ధోదక, ఫలోదక స్నానములు, కూష్మాండ బలి ప్రధానం కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ఆడపడుచులు జల కడవలను నెత్తిన ఎత్తుకుని వచ్చి బొడ్రాయికి జలాభిషేకం చేశారు. రాత్రి 10 గంటలకు అమ్మవార్లను ఆలయానికి తీసుకెళ్లి శాస్త్రోక్తంగా మైలలు తీసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా 3వ తేదీన ఉదయం అమ్మవార్లను ఆలయం నుండి రేగుబావి వద్దకు తీసుకెళ్లి పవిత్ర గంగా నీటి విగ్రహాలను శుద్ధి చేసి అందంగా అలంకరించి ఊరేగింపుగా గ్రామ చావడి వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన మండపంలో అమ్మవార్లకు ఒడిబియ్యం పోసి మొక్కులు చెల్లించుకుంటారు. రాత్రికి గర్భగుడికి తీసుకెళ్లి లక్ష్మీదేవమ్మ అమ్మవారికి కళ్యాణం నిర్వహిస్తారు. 4వ తేదీ తెల్లవారుజామున కుంభం



పెట్టి గ్రామ పొలిమెరల చుట్టూ బలి చల్లుట, 5వ తేదీ రాత్రి నాగవెల్లి మహోత్సవం కార్యక్రమాలు జరగనున్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ ఏసిరెడ్డి దయాకర్‌రెడ్డి, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్యలు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. హోమం, పూజ కార్యక్రమాల్లో సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, సింగిల్‌విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం కవిత, వార్డు సభ్యులు గోపగోని నర్సింహ, కోఆప్షన్ సభ్యులు కోయగూర నర్సింహ, మాజీ ఉపసర్పంచ్ నార్సింగ్ వెంకటేశం, పానుగుల్ల వ ఎంకటేశం, కోయగూర వెంకటేశం, బొడిగె విజయ్‌కుమార్, మున్నూరు రామలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

చిట్యాల రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామపంచాయితీ వద్ద సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, వట్టిమర్తి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బుర్ర రవీందర్‌రెడ్డి, ఏపూరు గ్రామపంచాయితీలో సర్పంచ్ పాలెం మాధవి మల్లేష్‌గౌడ్, చిన్నకాపర్తి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ బోయపల్లి వాణి శ్రీనివాస్‌గౌడ్, పెద్దకాపర్తి గ్రామపంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారిలు ప్రొఫెసర్ జయశంకర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జాతీయ జెండాను ఆవిష్కరించి వందనం చేసి జాతీయ గీతంతో పాటు తెలంగాణ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అమరులను, వారి త్యాగాలను గుర్తు చేసుకున్నారు. అమరవీరుల త్యాగఫలం, సీఎం కెసిఆర్ పోరాట ఫలితంగానే రాష్ట్రం సిద్ధించిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఆయా కార్యక్రమాల్లో



ఉపసర్పంచ్‌లు నూతి సత్యశ్రీ వెంకటేశం, సాగర్ల నరేష్‌యాదవ్, కార్యదర్శి కృష్ణయ్య, ఉప్పునూతల నరసింహ, ఆవుల మంజుల జానయ్య, నీలకంఠం నరేష్, ఏర్పుల సైదులు, దామోదర్, తెల్సూరి సైదులు, రాంరెడ్డి, తిరుమలయ్య, రాములమ్మ, భాగ్యలక్ష్మి, పల్లపు భీమయ్య, ఉపాధ్యాయులు జానకి, ఆదిలాబేగం, బూరుగు అరుణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు

తుర్కపల్లి, ప్రభాతవార్త :



తుర్కపల్లి మండల కేంద్రంలోతో పాటు అన్ని గ్రామాల్లోన గ్రామపంచాయతీ కార్యాలయంలో శుక్రవారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీపీ భూక్యా సుశీలరవీందర్‌నాయక్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ బ్రహ్మయ్య, బీఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్‌నాయక్, బిజేపీ మండల పార్టీ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణగౌడ్, తుర్కపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ పడాల వనిత శ్రీనివాస్, పల్లెపహాడ్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ సొక్కుల మోహన్‌రెడ్డి, వాసాలమర్రి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ పోగుల ఆంజనేయులు, ఇబ్రహీంపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నాగారం మహేందర్, దత్తాయిపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ వెన్నుకూచి రామ్మోహన్‌శర్మ, వెంకటాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ కల్లూరి ప్రభాకర్‌రెడ్డి, తిరుమలాపూర్ గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ నాంసాని సత్యనారాయణ, ములకలపల్లి గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, మండలంలోని ఆరురైతు వేదికల వద్ద ఏఈవోలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహాదేవుని శ్రీనివాస్, ఎంపీడీవో మానే ఉమాదేవి, ఎంపీటీసీలు బోరెడ్డి వనజ హనుమంతరెడ్డి, గిద్దె కరుణాకర్, మోహన్‌బాబు, ఎంపీవో వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ నాయకులు కోమటిరెడ్డి భాస్కర్‌రెడ్డి సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

చిట్యాల, జూన్ 2 (ప్రభాతవార్త)



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పట్టణంలో ఉత్సాహంగా ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, సిఐ శివరాంరెడ్డి, ఎంపిపి కొలను సునీత వెంకటేశంగౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవిలు తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వందిరి గీత రమేష్, జిట్టా పద్మ బొందయ్య, రెముడాల లింగస్వామి, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, కోనేటి కృష్ణ, మున్సిపల్ కమిషన్ రామ్‌దుర్గారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, పొలేపల్లి సత్యనారాయణ, మేడె సైదులు, జయరాపు శివప్రసాద్, జిట్టా చంద్రకాంత్, సిలువేరు శేఖర్, బొర్రారెడ్డి, దాసరి నరసింహ, బిజెపి నాయకులు చికిలంమెట్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీదేవమ్మ మారెమ్మ అమ్మవార్ల ఉత్సవాలు షురూ

చిట్యాల రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త)



మండల పరిధిలోని గుండ్రాంపల్లి గ్రామంలో కొలువైన శ్రీ ఆదిపరాశక్తి లక్ష్మీదేవమ్మ - మారెమ్మ అమ్మవార్ల కళ్యాణోత్సవం, బొడ్రాయి సప్తమ వార్షికోత్సవ వేడుకలు గురువారం రాత్రి గణపతి పూజతో ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధాన అర్చకులు రాగిచేడు జయంత్‌కుమార్‌తో పాటు ప్రభాకరశర్మ, దుర్గాప్రసాద్, రవికుమార్‌శర్మలు అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు గణపతి పూజ, స్వస్తివాచనం, వాస్తు యోగిని, నవగ్రహ, సర్వతోభద్ర, క్షేత్ర పాలకులకు పూజలు, రుత్విగరణం, ప్రదోషకాల పూజలు, అనుష్టానములు, మంగళ హారతులు, మంత్రపుష్పములు చేపట్టారు. సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గోపగోని నరసింహ, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ, సింగిల్‌విండో డైరెక్టర్ దోర్నాల రామచంద్రం, నార్సింగ్ వెంకటేశం, పానుగుల్ల వెంకటేశం, బత్తుల మల్లేశం గౌడ్, మిద్దెల వెంకటేశం, మున్నూరు రామలింగయ్య, నర్సింహ, బొడిగె విజయ్‌కుమార్, బొడిగె అంజయ్య తదితరులు పాల్గొన్నారు. నరేష్, ఏర్పుల సైదులు, దామోదర్, తెల్సూరి సైదులు, రాంరెడ్డి, తిరుమలయ్య, రాములమ్మ, భాగ్యలక్ష్మి, పల్లపు భీమయ్య, ఉపాధ్యాయులు జానకి, ఆదిలాబేగం, బూరుగు అరుణ, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

చిట్యాల రూరల్, జూన్ 2 (ప్రభాతవార్త)



బాలల హక్కుల పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్పంచ్ వీసం బాబు అన్నారు. మండలంలోని పిట్టంపల్లి గ్రామంలోని గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. చైర్మన్‌గా సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, కన్వీనర్‌గా అంగన్‌వాడీ టీచర్ పరమేశ్వరితో పాటు మరో 11 మందిని సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పరిధిలోని పరిశ్రమల్లో బాల కార్మికులను చేరనీయకుండా ఆ వ్యవస్థను రూపుమాపేందుకు కృషి చేస్తానన్నారు. అంగన్‌వాడీ టీచర్ మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలని, బాలల హక్కులు, లింగ వివక్షత, బాల్య వివాహాలు అరికట్టడం, భ్రూణ హత్యలు, లైంగిక వేధింపులు మొదలైన అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బందారు ప్రభాకర్‌రెడ్డి, పంతంగి కరుణాకర్‌గౌడ్, యాదమ్మ, శోభ, ఆమని, మారయ్య, జనార్దన్‌రెడ్డి, లింగస్వామి, జయంతిమాల, పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతు దినోత్సవం

చిట్యాల, జూన్ 2 (ప్రభాతవార్త)

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు రైతు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి గిరిబాబు తెలిపారు. స్థానిక రైతు వేదికలో జరిగే కార్యక్రమంలో చిట్యాల పట్టణంతో పాటు శివనేనిగూడెం, వట్టిమర్తి, వనిపాకలకు చెందిన రైతులు పాల్గొంటారని తెలిపారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని గత దశాబ్దంలో జరిగిన రైతు ప్రగతి నివేదికను వ్యవసాయ శాఖ రైతులకు వివరిస్తారన్నారు. అనంతరం రైతులతో అధికారులు, ప్రజాప్రతినిధులు సహపంక్తి భోజనాలు చేస్తారని ఆయన తెలిపారు.

# కన్నులపండువగా రాష్ట్ర అవతరణ దశాబ్ధ ఉత్సవాలు




**భువనగిరి, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలు యాదాద్రి భువనగిరి జిల్లాలో రంగ రంగ వైభవంగా కన్నులపండువగా ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాల్లో పార్టీ కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేసి అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. దశాద్ధి ఉత్సవాల ప్రారంభోత్సవానికి ప్రభుత్వం విప్ ఆలేరుఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా హాజరైయ్యారు. మొదటగా పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం అమరవీరుల కుటుంబాలను సన్మానించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి, ప్రగతి కార్యక్రమాలపై ప్రసంగించారు. తెలంగాణ అవతరించి నేటికి 9 వసంతాలు పూర్తి చేసుకుని దశాబ్ధి ఉత్సవాలను జూన్ 2,2023 నుండి జూన్ 22,2023 వరకు వైభవంగా చేసుకుంటున్నామని, మనం కలలుగంటున్న బంగారు తెలంగాణ నిర్మాణం దిశగా గడిచిన తొమ్మిదేళ్ళలో బలమైన అడుగులు వేయగలిగామని, తెలంగాణకు ఉజ్వల భవిష్యత్తు ఉండే విధంగా మనం ప్రవేశపెట్టిన ప్రణాళికలు సత్ఫలితాలిచ్చాయన్నారు. దేశంలో మరే రాష్ట్రం అమలు చేయని ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నాందిపలకడం ద్వారా తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శప్రాయంగా నలిచిందని, పలు రాష్ట్రాల ప్రతినిధులు, అధికారులు ఇక్కడికి వచ్చి మన పథకాలు, కార్యక్రమాలు పరిశీలించి ఆయా రాష్ట్రాలలో అమలు చేసేందుకు సమయత్తమవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. ముఖ్యంగా జిల్లాలో గడిచిన తొమ్మిది సంవత్సరాలలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నామనని, 2022 సంవత్సరం యాసంగి సీజన్‌లో 3లక్షల 10వేల 065 ఎకరాల విస్తీర్ణంలో పంటలను సాగు చేయడం జరిగిందని, రైతు బంధు పథకం కింద ఇప్పటి వరకు 2లక్షల 33వేల 461 మంది రైతులకు 2వేల 508 కోట్ల 15 లక్షల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగిందన్నారు. రైతు భీమా పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మరణించిన 2వేల 961 మంది రైతు కుటుంబాలకు 141 కోట్ల 45లక్షల వారి నామిని ఖాతాలలో జమ చేయడం జరిగిందని, జిల్లాలో ఉన్న 92 క్లస్టర్లలో రైతు వేదికల నిర్మాణ పనులు పూర్తి అయ్యాయని, వీటిలో ప్రతి మంగళవారం, శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఉద్యానవనశాఖ విషయానికి వస్తే .. లో జిల్లాలో 4,390 మంది రైతులు 12,997 ఎకరాలలో ఉద్యానవన మల్బరీ పంటలు సాగు చేస్తున్నారని, వీరికి రూ.40.94కోట్లు సబ్సీడీ అందజేయడం జరిగిందని, సూక్ష్మ నీటి పారుదల పథకం ద్వారా 7,663 ఎకరాలలో 328 మంది రైతులకు రూ.17.8కోట్ల సబ్సీడీ పొందారని,



ఆయిల్‌ఫాం పథకం ద్వారా రూ.20.44కోట్ల సబ్సీడీ అందజేయడం జరిగిందన్నారు. జిల్లా పంచాయతీ శాఖలో ఈ ఆర్ధిక సంవత్సరంలో 15వ ఆర్ధిక సంఘం నిధుల ద్వారా రూ.10.31కోట్లు, రాష్ట్ర ఆర్ధిక సంఘం నిధులు, ఎస్సీ, ఎస్‌టీఐ సబ్ ప్లాన్ నిధుల ద్వారా మొత్తం 1.83కోట్ల గ్రామపంచాయతీలకు విడుదల చేయడం జరిగిందన్నారు. వైద్య మరియు ఆరోగ్య శాఖకు విషయమై .. జిల్లాలో కేసిఆర్ కిట్ కార్యక్రమం ద్వారా ఇప్పటి వరకు 25వేల 428 మంది బాలింతలకు కేసిఆర్ కిట్లు అందజేయడం జరిగిందని, కంటి వెలుగు ద్వారా 3,25,166మందికి కంటి పరీక్షలు నిర్వహించగా 79,619 మందికి కంటి అద్దాలు ఇవ్వడం జరిగిందన్నారు. మిషన్‌భగీరథ ద్వారా అనేక పర్యాయాలు నిధులు విడుదల చేసి ప్రజలకు నీటి కొరత లేకుండా చేశారన్నారు. రెండు పడకల ఇళ్ళ నిర్మాణ పథకం ద్వారా మన జిల్లాకు 464 ఇండ్లు మంజూరై అందులో 1,158 ఇండ్లు పూర్తి కాగా మిగిలినవి పురోగతిలో ఉన్నవని, పూర్తి అయిన గృహాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి అయ్యిందని, కళ్యాణలక్ష్మీ - షాదీ ముబారక్ ఆడపిల్లల పెండ్లి ఖర్చుల భారీ భరించలేక నిరుపేద కుటుంబాలు పడుతున్న బాధలను ముఖ్యమంత్రి జిల్లా ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకు కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా 25,887 మంది లబ్ధిదారులకు రూ.248.80కోట్లు షాదీముబారక్ పథకం ద్వారా రూ.10.5కోట్లు ఆర్ధిక సహాయం అందించడం జరిగిందన్నారు. పేద ప్రజల కోసం పౌరసరఫరాలు, గొర్ల క ు ం ు వ మ ల క ు , మత్స్యకారులకు,చేనేత కార్మికులకు కేసిఆర్ ఒక పెద్దన్నల ఆర్ధికాభివృద్ధికి పాటుపడ్డాడని అన్నారు. ఆసరా ఫించ్ల పథకం కింద తెలంగాణ ప్రభుత్వం వృద్ధాప్య, వితంతు, కల్లుగీత, చేనేత, బీడీ కార్మికులకు నెలకు రూ.2016లు చొప్పున, దివ్యాంగులకు రూ.3016 చొప్పున ఇస్తుందన్నారు. జిల్లా ఏర్పడిన తరువాత పరీక్షలు నిర్వహించి అర్హులైన వారికి ఇప్పటి వరకు 11,244 మందికి దివ్యాంగులకు సదరం సర్టిఫికేట్లు అందజేయడం జరిగిందన్నారు. షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి, జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవ సహకార అభివృద్ధి సంగం లిమిటెడ్ ద్వారా కృషి చేస్తున్నారని, గిరిజన సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తన్నారని, హైద్రాబాద్ బంజారాహిల్స్‌లో బంజారా భవన్, ఆదివాసీ కుమరంభీం భవన్ నిర్మాణం చేయడం జరిగిందన్నారు. ఉచిత 24 గంటలు నిరంతర విద్యుత్ వ్యవసాయానికి సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. పరిశ్రమల వల్ల కూడా నిరుద్యోగులకు కొలువులు దొరికాయన్నారు. సీఎం కప్ టోర్నమెంట్‌లో భాగంగా మండల స్థాయి క్రీడాపోటీలు జిల్లాలో 17 మండలాల్లో ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందన్నారు. 17 మండలాల నుండి 724 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో 138 మంది క్రీడాకాకారులను రాష్ట్ర స్థాయి క్రీడాకారులను రాష్ట్ర స్థాయి క్రీడ పోటీలలో పాల్గొనడానికి పంపించడం జరిగిందని, సీఎం కప్ టోర్నమెంట్‌లో రాష్ట్ర స్థాయి ఖోఖో క్రీడా పోటీలలో మహిళ విభాగంలో మన జిల్లా మొదటి బహుమతి రావడం గర్వకారణం అన్నారు. వివిధ సంక్షేమ పథకాల్లో పేద ప్రజల వెంట నిలుస్తుందని అన్నారు. ముఖ్యంగా రాచకొండ పోలీసులు ఫ్రెండ్లీ పోలీసు విధానాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తూ మన రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తున్నారని, నేరాల నియంత్రణకై జిల్లాలో అన్ని గ్రామాలలో, పట్టణాలలో ముఖ్యమైన కూడళ్ళలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలను నివారించే చర్యల్లో భాగంగా జిల్లాలోని ప్రధాన పట్టణమైన భువనగిరి, చౌటుప్పల్, యాదగిరిట్టులో ప్రత్యేక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజలలో సాంఘిక దురాచారాలపై అన్ని ముఖ్యమైన ప్రాంతాలలో సాంస్కృతిక ప్రదర్శనలు ఇస్తూ ప్రజలలో సరైన అవగాహన కల్పిస్తున్నారన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మన యాదాద్రి భువనగిరి జిల్లాలో పరిపాలనను ప్రజలకు చేరువగా తీసుకెళ్ళి అభివృద్ధి ఫలాలను ప్రజలందరికి అందేటట్లుచేయడానికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, పాత్రికేయులకు, స్వచ్ఛంద సంస్థలకు, బ్యాంకర్లకు ఈ సందర్బంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా శాంతి

**- కలెక్టరేట్‌లో ఘనంగా ప్రారంభమైన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**

**- బంగారు తెలంగాణ సాధించడానికి పునఃరంకితమైదాం**

**-రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాల్లో ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతహేందర్‌రెడ్డి,**

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్‌రెడ్డి**



భద్రతలు కాపాటడంలో తమ వంతు కృషి చేస్తున్న జిల్లా పోలీసుల యంత్రాంగాన్ని అభినందిస్తూ అందరం కలిసి బంగారు తెలంగాణ సాధనలో పునరంకితులవ్వాలని పిలుపునిచ్చారు. ఉత్సవాల్లో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి, రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ డీ.శ్రీనివాస్‌రెడ్డి, గ్రంధాలయ సంస్థ చైర్మన్ అమరేందర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, జిల్లా రైతు సమన్వయ అధ్యక్షుడు కొలుపుల అమరేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కృష్ణయ్య, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# జిల్లా అభివృద్ధికి కృషి



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టర్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి అనంతరం కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. జిల్లాలో అభివృద్ధి శరవేగంగా జరుగుతుందని ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గడప గడపకు చేరుతున్నాయన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో అధికారు లు ప్రభుత్వ పథకాల అమలుకు కృషి చేయాలన్నారు. పారిశ్రామిక, నీటి పారుదల, విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన రంగాల్లో గణనీయ ప్రగతి సాధించామన్నారు. విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, సీపీవో వెంకటేశ్వర్లు, పిడి కిరణ్‌కుమార్, డీపీవో యాదయ్య, డీఏవో రామారావునాయక్, డిహెచ్‌వో శ్రీధర్‌గౌడ్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
నల్గొండ జిల్లా :
నల్గొండ టౌన్, రూరల్, మునుగోడు, చండంపేట టౌన్, రూరల్, అడివిదేవులపల్లి
సూర్యపేట జిల్లా :
సూర్యాపేట టౌన్, రూరల్, క్రైమ్
సంప్రదించాల్సిన చిరునామా
జె. వెంకటరత్నం
రీజినల్ మేనేజర్
సెల్ : 8008003364